WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 08 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 38
పేజీలు: 08 | వెల: రూ.2:00






## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

### 400 మంది ట్రైనీలకు లేఆఫ్ ప్రకటన

బెంగళూరు,ఫిబ్రవరి7(సాక్ష్యం): ఫ్రెషర్ల నియామకాల విషయంలో ఆ మధ్య తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇన్ఫోసిస్ ఎట్టకేలకు గతేడాది వారిని విధుల్లోకి తీసుకుంది. అయితే, ఇందులో కొంతమందికి సంస్థ తాజాగా ఉద్వాసన పలికినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించినట్లు


మిగతా 2 లో..




## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

- 10నుంచి ఫ్రాన్స్‌లో పర్యటన
- 12, 13 తేదీల్లో అమెరికా టూర్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో


మిగతా 2 లో..


## కులగణనకు క్యాబినెట్ ద్వారా

# చట్టం చేస్తాం

## సర్వేలో బీసీలు 5.5 శాతం పెరిగారు

## కులగణన ఆషామాషీగా చేసింది కాదు

- పకడ్బందీగా రాష్ట్రంలో విజయవంతం చేశాం
- సర్వే ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్నాం
- ఏ నిర్ణయమైనా అధిష్టానానిదే ఫైనల్
- మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే
- పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది
- త్వరలోనే కూర్పుపై ప్రకటన ఉంటుంది
- కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే..
- నాకు రాహుల్ గాంధీకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదు
- ఇద్దరి మధ్య సాన్నిహిత్యం అలానే ఉంది
- ఇక్కడ నా ప్రమేయం ఏదీ ఉండదన్న సీఎం రేవంత్
- పీసీసీ కార్యవర్గం కూర్పుపై కేసీ వేణుగోపాల్ చర్చలు
- విడివిడిగా తెలంగాణ నేతలతో సుదీర్ఘంగా సమాలోచన
- చివరగా సీఎం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే


మిగతా 2 లో..




## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం




మిగతా 2 లో..


## రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు

- రేషన్ కార్డుల డేటా బేస్ మీసేవకు అనుసంధానం
- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు మీసేవ కమిషనర్‌కు పౌరసరఫరాల శాఖ లేఖ రాసింది. రేషన్ కార్డుల డేటా బేస్‌ను మీసేవకు అనుసంధానం చేయాలని ఎన్ఐసీని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కోరారు.


మిగతా 2 లో..


## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన

# రేవంత్

### దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు

- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్
- ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు
- నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
- ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు
- నిత్యం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టు
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్




హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ


మిగతా 2 లో..


## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల

# ఫలితాలు

- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఏసిబి
- ఏసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది


మిగతా 3 లో..





# సంపాదకీయం

## ఇంకెన్నాళ్లీ తిరోగమన చర్యలు

ఏటా స్వాతంత్ర్య సాధించి దాదాపు 78 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. ఉచిత పథకాలు, తాయిలాలు, ఉచిత బియ్యం, రూపాయికే కిలో బియ్యం, పెన్షన్లు ఇవే అభివృద్ధి, ఇవే పాలన అన్న తీరుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది ప్రజలు ప్రశ్నించడం నేర్చుకోవాలి. మనకు విదిలిస్తున్న డబ్బులతో అధికా పన్నులు ఏదో ఒక రూపంలో వసూలు చేయక తప్పదని కూడా గుర్తించాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన కారణంగా అభివృద్ధి అన్నది అడుగంటి పోఓతంది. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక ఇప్పుడు ప్రజలు క్షోభ పడుతున్నారు. అబివృద్ధి ఆగిపోతోంది. ఇలాంటి సందర్భంగా అప్పులుపై చర్చ చేసి, అప్పులు చేయకుండా కట్టడి చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రాలు దివాళా తీస్తాయి. జీతాలు కూఆ ఇవ్వలేని దుస్థితి వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ప్రజలు బాగుపడతారని అనుకున్నారు. ఉద్యోగ ఉపాధి లభిస్తుందని అన్నారు. అయితే ఓ కుటుంబం రాజభోగాలు అనుభవించింది. వారి అనుయాయులు పదవులు దక్కించుకున్నారు. భూములు మాయం అయ్యాయి. 7లక్షల కోట్ల అప్పులు చూపారు. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేకుండా పోయింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయింది. ధరలు దాడి చేస్తున్నాయి. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు కారణంగా మరింతగా ధరలు దాడిఇ చేస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే భాగ్యం లేని పరిస్థితులు వచ్చాయి. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిఫిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించగలిగేలా ఇవన్నీ ఉన్నాయి. కానీ తొలిరోజే రాష్ట్రపతి ప్రసంగాన్ని కాంగ్రెస్ బహిష్కరించింది. అమెరికా నుంచి అక్రమ వలసదారులను పంపితే యాగీ చేస్తున్నారు. ఏ దేశంలో అయినా ఇది సాధారణమే. మనం మాత్రమే మిన్నకున్నాం. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. విపక్షాలుప్రజల సమస్యల కన్నా సొంత ఎజెండాతో పనిచేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. ప్రజలు సొంతంగా ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. ఈ విధానాలు పోతేనే దేశం బాగుపడుతుందని గుర్తించాలి.

# కులగణనకు క్యాబినెట్ ద్వారా చట్టం చేస్తాం



**మొదటిపేజీ తరువాయి..**

విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

తన ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వేలో బీసీలు 5.5 శాతం పెరిగారని, ఓసీలు 5.5 శాతం తగ్గారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తమ సర్వేలో బీసీలు తగ్గి, ఓసీలు పెరిగారన్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. "వందేళ్లుగా ఇలాంటి లెక్కలు లేవు. ఇప్పుడు పకడ్బందీగా కులగణన చేయించి ప్రజల ముందు పెట్టాం. ఈ వివరాలపై క్యాబినెట్ ద్వారా చట్టం చేస్తాం. ఈ వివరాల ప్రాతిపదికగా స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్నాం" అని వివరించారు. వర్గీకరణకు శాసనసభ ఆమోద ముద్ర వేసిందని, ఇక చట్టం చేయడమే మిగిలిందని చెప్పారు.

మాదిగలు, ఉప కులాల రిజర్వేషన్ 9 శాతానికి పెరిగిందని, గ్రూప్–1లో ఉన్న అత్యంత వెనకబడిన వర్గాల ఉప కులాలను కూడా కలిపితే 10 శాతం అవుతుందని సీఎం రేవంత్ చెప్పారు. ఎన్నడూ ఏ ఉద్యోగం చూడని వారిని కలిపి గ్రూప్–1లో చేర్చామన్నారు. ఈ సందర్భంగా మాదిగలకు 11 ౢ రిజర్వేషన్ ఇవ్వాలని మంద కృష్ణ డిమాండ్ చేస్తున్నారు కదా అని విలేకరులు ప్రశ్నించగా.. పద్మశ్రీ తర్వాత పద్మభూషణ్ రావాలనుకుంటున్నారేమో అని రేవంత్ రెడ్డి చమత్కరించారు. సుప్రీం కోర్టు, జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమిషన్ క్రీమీలేయర్‌ను అమలు చేయాలని చెప్పినా తాము తిరస్కరించామని తెలిపారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ ఓబీసీ అని, ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన తన కులాన్ని మార్చుకున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ఓబీసీల గురించి తనకు పాఠాలు చెప్పే అర్హత బీజేపీకి లేదన్నారు. "కిషన్ రెడ్డి ఓబీసీ అయిన దత్తాత్రేయ స్థానంలో పోటీ చేశారు. మరో ఓబీసీ అయిన సంజయ్ స్థానంలో పార్టీ అధ్యక్షుడిగా వచ్చారు. ఆ ఇద్దరి స్థానాలను లాక్కున్నది కిషన్ రెడ్డే" అని ఆరోపించారు. ఆంధ్రాలో కాపు అధ్యక్షుడిని తీసేసి అగ్రవర్ణానికి చెందిన వారిని నియమించారని, ఓబీసీలకు అన్యాయం జరిగిందని మాట్లాడేది వీళ్లా అని రేవంత్ మండిపడ్డారు. 'కేసీఆర్ ప్రభుత్వం బీసీలుగా ప్రకటించిన వారిలో ముస్లింలు కూడా ఉన్నారు. ముస్లింలను ఆయన ప్రత్యేకంగా చూపించలేదు. ముస్లింల గణాంక వివరాలు లేనందువల్ల సుప్రీంకోర్టులో కోటాపై స్టే విధించారు. ఇప్పుడు లభించిన ముస్లింల గణాంక వివరాల ఆధారంగా వారు రిజర్వేషన్ కోసం కోర్టుకు వెళ్లేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి" అని ముఖ్యమంత్రి వివరించారు. బీసీలతో సంబంధం లేకుండా వారు రిజర్వేషన్లు పొందేందుకు వీలు కలిగిందని చెప్పారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం జరిపించిన సమగ్ర కుటుంబ సర్వేలో 51 శాతం బీసీలు, 21 శాతం ఓసీలు, 18 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని, అప్పుడు ముస్లింలను బీసీల్లో పరిగణించి లెక్కించారని గుర్తు చేశారు. తాము జరిపించిన సర్వేలో బీసీలను 'ఏబీసీడీఈ'గా వర్గీకరించారని, ముస్లింలను 'ఈ కేటగిరీ'లో చేర్చామని తెలిపారు. ఏబీసీడీలకు చెందిన బీసీలు 46.25 శాతం, ముస్లింలు 10.8 శాతం ఉన్నారని, ఇద్దర్నీ కలిపితే 56.33 శాతం ఉన్నారని చెప్పారు. హిందూ ఆచారాలను పాటించే ఓసీలు 12.5 శాతం, ముస్లిం ఆచారాలను పాటించే ఓసీలు 3 శాతానికిపైగా ఉన్నారని, మొత్తం కలిపితే 15.5 శాతానికిపైగా ఓసీలు ఉన్నారని వివరించారు. ఎస్సీలు 17.45 శాతం, ఎస్టీలు 10.06 శాతం మేరకు ఉన్నారన్నారు. కేసీఆర్ హయాంలో నిర్వహించిన సర్వేలో ఓసీలు 21 శాతం ఉంటే.. తమ సర్వేలో 15.5 శాతానికి తగ్గారని, అటువంటప్పుడు ఓసీలు పెరిగారని ఎలా అంటారని రేవంత్ ప్రశ్నించారు. దళితుల్లో సగం మంది క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నారని, క్రైస్తవులుగా ఉన్నవారు తమది క్రైస్తవ మతమని చెప్పుకోలేదని తెలిపారు. కేసీఆర్ జరిపించిన సర్వే తప్పుడు తడకలుగా ఉందని, స్పెల్లింగ్ మిస్టేక్‌ను కూడా చూసుకోకుండా కులాల సంఖ్యను పెంచారని తప్పుబట్టారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాలు 82 ఉన్నాయని రాశారని, ఉన్నవి 59 ఉప కులాలైతే మిగతావి ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. 'మోచీ' అన్న పదం స్పెల్లింగ్ ఒకరు ఒకరకంగా రాస్తే మరొకరు ఇంకో రకంగా రాశారని, రెండింటినీ వేర్వేరు కులాలుగా పేర్కొన్నారని తప్పుబట్టారు. కేసీఆర్ మాదిరిగా ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీ పిల్లలను పంపించి కేవలం 12 గంటల్లో తమ ప్రభుత్వం సర్వే జరిపించలేదని, సర్వే ఎలా చేశామో తాను అసెంబ్లీలో వివరించానని చెప్పారు. తమ సర్వే అత్యంత శాస్త్రీయమైనదన్నారు. తాను జరిపించిన సర్వేలో 33వ పేజీ తెరిచి చదువుకొమ్మని బీజేపీ సభ్యుడు పాయల్ శంకర్‌కు సభలోనే చెప్పానని, తీన్మార్ మల్లన్న ఏమి ఆశించి దాన్ని వ్యతిరేకించారో తనకు తెలియదని, బహుశా రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తాడేమోనని రేవంత్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలు తనపై తిరుగుబాటు చేస్తున్నారన్న కథనాలనూ కొట్టిపారేశారు. వారు సరదాగా కూర్చుని విందు చేసుకుంటే చిలువలు పలవలు అల్లి ప్రచారం చేశారని నవ్వుతూ బదులిచ్చారు. 'అనిరుధ్ రెడ్డి పిలిస్తే పది మంది ఎమ్మెల్యేలు వెళతారా?' అని ప్రశ్నించారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి మహబూబ్‌నగర్‌కు నీటి కోసం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు జూపల్లి కృష్ణారావును లెటర్ ఇచ్చి తానే బెంగళూరు పంపానని చెప్పారు. తన ఢిల్లీ పర్యటనలో ఈసారి కులగణనపై, పీసీసీ కార్యవర్గంపై మాత్రమే చర్చలు జరిగాయని, మంత్రివర్గ విస్తరణపై పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటానని రేవంత్ చెప్పారు. ఎవరి పేర్లనూ తాను సిఫారసు చేయడం లేదని వివరించారు. ప్రతిపక్ష నేతలపై కేసులు, అరెస్టుల విషయంలో చట్టప్రకారం నడుచుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అర్జెంట్‌గా అరెస్టు చేసి జైల్లో వేయాలన్న యోచన తనకు లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో లండన్ కంపెనీకి నోటీసు ఇచ్చామని, వారు టైమ్ అడిగారని, వారి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన తర్వాత పర్యవసానాలు ఉంటాయని తెలిపారు. కేటీఆర్ అరెస్టు ఆగిపోవడంపై మాట్లాడుతూ.. పకడ్బందీగా ఆధారాలు లేకుండా అరెస్టు అయితే బెయిల్‌పై బయటకు వస్తారని వివరించారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఏమి చెబుతుందో చూస్తామని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎసలకు గతంలో రహస్య స్నేహం ఉండేదని, అది ఇప్పుడు బహిరంగం అయిందని, అందుకే ఢిల్లీ వచ్చిన కేటీఆర్ ఇద్దరు మంత్రులను కలిశారని అన్నారు. సినీ నటుడు నాగార్జున ప్రధాని మోదీని కలిశారని విలేకరులు ప్రస్తావించగా.. ఆయన భూ ఆక్రమణ గురించి 2016లోనే మాట్లాడానని, అధికారంలోకి వచ్చాక చర్య తీసుకున్నానని తెలిపారు. ఆక్రమించారు కనుకే మునిసిపల్ టాక్స్ కట్టలేదని చెప్పారు.మరోవైపు పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరిపారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. ఆ క్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్‌లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్టానం నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

గురువారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. అందుకోసం లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈ సభలు జరిగేలా ఆ పార్టీ నేతలు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు.

## ఇన్ఫోసిస్ సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..**

ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. వరుస ఎవాల్యుయేషన్ పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు తెలుస్తోంది. గతేడాది అక్టోబర్‌లో ట్రైనీలుగా చేరిన వారిలో సగం మందిపై వేటు పడినట్లు సమాచారం. వరుసగా మూడు ఎవాల్యుయేషన్ పరీక్షల్లో ఫెయిల్ అయిన వారిని తొలగిస్తున్నారట. ట్రైనీలను బ్యాచ్‌ల వారీగా పిలిచి వారితో 'మ్యూచువల్ సెపరేషన్' లెటర్లపై సంతకాలు చేయించుకుంటున్నట్లు సదరు కథనాలు తెలిపాయి. అయితే, దీనిపై ఇన్ఫోసిస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. 'ఇది చాలా అన్యాయం. మేం ఫెయిల్ అవ్వాలనే ఉద్దేశంతోనే ఆ పరీక్షలను చాలా కఠినంగా పెట్టారు. ఇప్పుడు మా భవిష్యత్తు కష్టంగా మారింది' అని ఉద్వాసనకు గురైన ఓ ట్రైనీ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల్లోపు ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని అల్టిమేటం జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలపై నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై కార్మిక శాఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపింది. 2022–23 నియామక ప్రక్రియలో భాగంగా 2000 మంది ఫ్రెషర్లను ఇన్ఫోసిస్ ఎంపిక చేసింది. సిస్టమ్ ఇంజినీర్, డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజినీర్ తదితర పోస్టులకు ఎంపిక చేస్తూ, వారికి అదే ఏడాది ఆఫర్ లెటర్లు ఇచ్చింది. వారంతా 2022 బ్యాచ్ ఉత్తీర్ణులు. అన్ని రకాల పరీక్షలను పూర్తి చేసినా వీరిని విధుల్లోకి తీసుకోవడంలో మాత్రం ఆలస్యం చేస్తూ వచ్చారు. దీంతో కంపెనీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు కార్మిక శాఖ వద్ద ఫిర్యాదు సైతం నమోదైంది. ఈ క్రమంలో రెండేళ్లు ఆలస్యంగా 2024 ఏప్రిల్‌లో వారిని ఉద్యోగాల్లోకి తీసుకుంది.

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

**మొదటిపేజీ తరువాయి..**

పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు

కొత్త రేషన్ కార్డులతో పాటు కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు ప్రజల నుంచి చాలా కాలంగా డిమాండ్ ఉంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమంలోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. తెల్లరేషన్ కార్డు కోసం గ్రామాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపు వార్షికాదాయం ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో మాగాణి మూడున్నర ఎకరాలు, చెలక ఏడున్నర ఎకరాల గరిష్ఠ పరిమితిని ప్రభుత్వం విధించింది.

## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే.. అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన చిత్రం 'తండేల్' నేడు విడుదల అయింది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరో నాగ చైతన్యను ఇప్పటి వరకు లవర్ బాయ్‌గానే చూసిన అక్కినేని అభిమానులకు తనలోని మరో యాంగిల్‌ను చూపించారు నాగ చైతన్య . పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య నటించి అందరిని మెప్పించారు. చందు మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది.



### నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన

# రేవంత్

**మొదటిపేజీ తరువాయి..**

ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365–బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై



బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబాబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. "పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

## సరిహద్దుల్లో పాక్ చొరబాట్ల కుట్ర భగ్నం

### ఏడుగురిని హతమార్చిన భద్రతా బలగాలు

శ్రీనగర్,ఫిబ్రవరి7(సాక్ష్యం): భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. నియంత్రణ రేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని



పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాటీ సెక్టార్‌లో ఫిబ్రవరి 4- 5 మధ్యరాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖను దాటి భారత ఫార్వర్డ్ పోస్ట్‌పై దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌పై సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో 2-3 పాకిస్థానీ ఆర్మీ రెగ్యులర్స్ ఉన్నట్లు పేర్కొన్నాయి. మిగతా వారు ఉగ్రవాదులని, వారు అల్-బదర్ గ్రూప్‌నకు చెందిన వారై ఉంటారని సదరు వర్గాలు తెలిపాయి. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మంత్రం వల్లెవేసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కశ్మీర్ సహా అన్ని సమస్యలన్నింటినీ భారత్‌తో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ కూడా హాజరైనట్లు ప్రచారం జరిగింది. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

### ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు

### మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## వెనక్కి పంపించే జాబితాలో మరో 487మంది

### విదేశాంగశాఖకు అమెరికా సమాచారం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): అక్రమ వలసదారులను తరలింపు ప్రక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా ఇప్పటికే 104 మంది భారతీయులను వెనక్కి పంపించింది. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది. వలసదారులను సంకెళు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు. సైనిక విమానాల్లో తరలిస్తోన్న ప్రక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ ప్రక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు.అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ (ఆ÷ఔనీసబిజీబితినీని) కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు.

## డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తున్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని



అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

### చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు

### ద్రవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం

### వివరాలు వెల్లడించిన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబై,ఫిబ్రవరి7(సాక్ష్యం): విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు. కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.



## షాపు కూల్చివేతపై మహిళ ఆందోళన

### పెట్రోల్ బాటిల్‌తో రోడ్డుపై బైఠాయింపు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): కల్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.

## ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపుతో ఊరట

### గృహరుణ వినియోగదారులకు తగ్గనున్న ఇఎంఐ

ముంబై,ఫిబ్రవరి7(సాక్ష్యం): గృహ రుణ వినియోగదారులకు ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. రెపోరేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో దాని ప్రభావం గృహరుణదారులకు ఊరట కలిగించనుంది. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలోపెట్టకుంటూనే వృద్ధికి ఊతం ఇవ్వాలన్న ఉద్దేశంతో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీనికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపోరేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గింది. ఐదేళ్ల నుంచి వడ్డీ రేట్లు పెరగడం తప్ప.. తగ్గడం చూడని హోమ్‌లోన్ కస్టమర్లకు ఇది ఊరట కల్పించే అంశమనే చెప్పాలి. ఆ మేరకు ఈఎంఐ తగ్గనుంది. ఆర్‌బీఐ తగ్గించిన రెపో రేటు పావు శాతమే అయినప్పటికీ గృహరుణ వినియోగదారులు నెలవారీ చెల్లించే ఈఎంఐలో చాలావరకు తేడా కనిపిస్తుంది. ఉదాహరణకు 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే... 9 శాతం వడ్డీ అనుకుంటే నెలకు రూ.44,986 చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఆ మొత్తం రూ.44,186కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.800 ఆదా అవుతుంది. గృహరుణం తీరడానికి ఇంకా పదేళ్ల సమయం ఉందనుకుంటే 120 నెలలకు రూ.800 చొప్పున దాదాపు రూ.96వేల వరకు మిగులుతుంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణ గ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. పై ఉదాహరణనే మళ్లీ తీసుకుంటే.. రూ.50 లక్షల రుణంపై 9 శాతం వడ్డీ రేటు కింద 20 ఏళ్లకు 57.96 లక్షలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో 8.75 శాతం వడ్డీ తగ్గినప్పుడు ఈఎంఐని స్థిరంగా కొనసాగిస్తే.. దాదాపు 10 నెలల గడువు తగ్గుతుంది. దీంతో వడ్డీ మొత్తం 53.6 లక్షలకు తగ్గుతుంది. తద్వారా రూ.4 లక్షలపైనే ఆదా అవుతుంది. కాబట్టి రుణ కాల్యవధి ఆప్షన్‌ను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. 2025 బడ్జెట్ తర్వాత రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో 6.50 ఉన్న రెపో రేటు 6.25శాతంకి తగ్గింది. ఇది గృహ రుణ గ్రహీతలకు ఉపశమనంగా ఉంటుంది. వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు అవకాశం ఉంటుంది. ఫ్లోటింగ్ రేట్ లోన్ల కింద ఉన్న రుణగ్రహీతలు తక్కువ వడ్డీ రేట్ల నుండి ప్రయోజనం పొందుతారు. బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ రేటు తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు పూర్తిగా ప్రసారం చేయడానికి కొంత సమయం పట్టవచ్చు, ఇది వారి పాలసీలపై ఆధారపడి ఉంటుంది.తక్కువ రుణ వ్యయాలు రియల్ ఎస్టేట్ మార్కెట్లో గృహ రుణాలకు డిమాండ్‌ను పెంచుతాయని, గృహనిర్మాణాన్ని మరింత సరసమైనదిగా మారుస్తుందని, రంగ వృద్ధిని ఉత్తేజపరుస్తుందని భావిస్తున్నారు. ఇది గృహ కొనుగోలుదారులు, డెవలపర్‌లకు సానుకూల పరిణామం, ఇది అమ్మకాలు పెరగడానికి, కొత్త ప్రాజెక్టు ప్రారంభాలకు దారితీస్తుంది.

## ఫిర్యాదు చేయుటానికి వస్తే లొంగదీసుకున్నాడు

### మాయమాటలు చెప్పి మోసం

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

## త్వరలో మంత్రివర్గ విస్తరణ!

**నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు**
**మంత్రి పదవుల ఖరారుపై కొత్త ఫార్ములా**
**పార్టీ నేతలకు కీలక సూచనలు**
**పిసిసి కార్యవర్గంపై అధిష్టానం కసరత్తు**
**నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉండే ఛాన్స్?!**

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన హైకమాండ్ కసరత్తు చేస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు.. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో హైకమాండ్ అలర్ట్ అయింది. దీంతో, పదవుల విషయంలో కీలక నిర్ణయానికి సిద్దమైంది. మంత్రి పదవుల ఖరారుపైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తో చర్చలు ముఖ్యమంత్రి రేవంత్ పార్టీ ముఖ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లారు. పార్టీ నేత కేసీ వేణుగోపాల్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. కుల గణన పైన నివేదికను సమర్పించారు. కాగా, మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కార్యవర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల పైన చర్చ చేసారు. దీంతో, హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. మోక్షజ్ఞ సరసన మెగా హీరోయిన్ ఖరారు? ప్రతిపాదనలు సిద్దం పార్టీ ముఖ్య నేతలు చర్చించి.. తమకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరినట్లు పార్టీ నేతలు చెబు తున్నారు. సీఎం రేవంత్, భట్టి, ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తో పాటుగా పార్టీ ఇంఛార్జ్ సైతం ఢిల్లీలోనే ఉన్నారు. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినేట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది. అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. %ూశీషవతీవం దీఎ% కీలక మంత్రాంగం ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెం ట్స్ నియామకంలో మైనార్టీ- ఎస్సీ- ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో రేవంత్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 15 తరువాత స్థానిక సంస్థల ఎన్నికల పైన నిర్ణయం ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఈ రోజు ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం. పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్ గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అడ్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
**CIN : U65923K12010PIC039179**

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | శ్రీను మాలోతు<br>రోజ మాలోతు<br>వాస్య నాయక్ మాలోతు<br>**/NLAP0112002185/**<br>తిరుమల Talies X Road | ఇంటి.నం.1-68 రామచంద్రపురం తండా, సింహపురి, మట్టమపల్లి, రామాలయం గుడి దగ్గర, నల్గొండ, తెలంగాణ-508204, తూర్పు - సిసి రోడ్డు & మెయిన్ బజార్, పడమర-మాలోతు అంజయ్య ఇల్లు, దక్షిణం-సిసి రోడ్డు & మెయిన్ బజార్, ఉత్తం - మాలోతు కమల్ల ఇల్లు | 11-01-2025 | 15-01-2025 & రూ. 256010/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

సం/-
**తేది : 8 ఫిబ్రవరి 2025**
**ప్రదేశం : తెలంగాణ**
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి




**కోదాడ ఫిబ్రవరి 7 (సాక్ష్యం)** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గస్థాయి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన విజేతలకు నేడు రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ లో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సిహెచ్ యామిని, ద్వితీయ బహుమతి రాహుల్ చౌదరి, తృతీయ బహుమతి వి హర్షవర్ధిని , చతుర్ధ బహుమతి బి సందీప్ రెడ్డి గెలుపొందారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, బహుమతుల దాతలు పింగ్రాతి హనుమంతరావు సిరాపరపు శ్రీనివాసరావు అంబాల వెంకటి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్ పదిరె మహేష్ మండవ మధు రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ )** : హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం ఆడిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విద్యారణ్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని సంగీత, నృత్య కార్యక్రమాల్ని నిర్వహించారు. త్యాగరాజ ఆరాధన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలలోహనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని హైదరాబాద్ నుండి వచ్చిన కళాకారులతో పాటు స్థానిక కళాకారులు, కళాశాల అధ్యాపక బృందంతో కలిసి త్యాగరాజ కీర్తనను ఆలపించారు.అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన పలువురు కళాకారులతో పాటు స్థానిక కళాకారులు పలు త్యాగరాజ కీర్తనలు ఆలపించగా కలెక్టర్ తిలకించారు.స్థానిక కళాకారులతో పాటు హైదరాబాద్ కు చెందిన కళాకారులు త్యాగరాజ కీర్తనలను ఆలపించి సంగీత అభిమానులను అలరింపజేశారు.విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాకారులందరికీ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అభినందనలు తెలియజేశారు.కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, కళాకారులందరికీ స్వర్ణోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు.విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ నాడ్గౌడ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన

ఈ వేడుకలలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, అనుముల యోష , హైదరాబాద్ లో ని తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓని విజయ్, తదితరులతోపాటు కళాకారులు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

## వ్యాపారుల దోపిడికి వత్తాసు పలుకుతున్న మార్కెట్ అధికారులు



* ఎనుమాముల మార్కెట్ ను సందర్శించిన
* అఖిల భారత రైతు సమాఖ్య బృందం

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ )** : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో దోపిడి చేస్తూ నిండా ముంచుతున్నారని వ్యాపారుల కబంధహస్తాల్లో మార్కెట్లు నడుస్తున్నాయని వారికి మార్కెట్ అధికారులు అండగా నిలుస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి రైతుల పంటల కొనుగోలు పరిస్థితి, కనీస వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్, సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ రైతుల పంటల దోపిడీకి అడ్డగా మారి రైతుల పంటలను చేస్తున్నారని వ్యాపారుల కనుసనల్లో మార్కెట్ వ్యవస్థ నడుస్తున్నదని వ్యాపారులందరు సిండికేట్ అయి వారి లాభాలను దృష్టిలో పెట్టుకొని పంటల ధరలను నిర్ణయిస్తూ జెండా పాట పెడుతున్నారని కనీసం ఆ జెండా పాట అయినా రైతులందరికీ ఉత్పత్తులకు వర్తింప చేయకుండా కుంటి సాకులతో మోసం చేస్తున్నారని తామే మార్కెట్ వ్యవస్థ అన్నట్లు వ్యవహరిస్తున్నారని వారికి మార్కెటింగ్ అధికారులు అండగా పిలుస్తున్నారని రైతు సంఘాలు రైతులకు అండగా నిలవకుండా మార్కెట్ సందర్శించకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నారని ఈ క్రమంలో మిర్చి రైతులు ఎకరానికి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండించి మార్కెట్కు తీసుకువస్తే అంతర్జాతీయంగా మిర్చి పంటకు డిమాండ్ ఉన్న ఎనుమాముల మార్కెట్లో మాత్రం కేవలం 13 400 రూపాయల క్వింటాకు జెండా పాట పాడి ఆచరణలో ఎనిమిది వేలకు మించి కొనుగోలు చేయడం లేదని దీంతో రైతులకు కూలీలకు సరిపడా డబ్బులు సైతం వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని అమలు చేస్తే రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మార్క్ ఫెడ్,నాఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు చేయించి కనీస మద్దతు ధర కింటాకు 25వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మార్కెట్లో కనీస వసతుల సదుపాయాలను మెరుగుపరచాలని మార్కెట్ దోపిడిని అరికట్టి శాస్త్రీయ పద్ధతిలో పంటల ధరల నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మార్కెట్ కార్యదర్శి శ్రీమతి పోలేపాక నిర్మలకు మెమోరాండం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ సహాయ కార్యదర్శి గోనె రామచందర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజన్న జిల్లా కోశాధికారి ఊరటి హంసల్ రెడ్డి ఏఐకెఎఫ్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ జక్కుల అశోక్ అప్పనపురి నరసయ్య మాలి ప్రభాకర్ పరిమళ గోవర్ధన్ రాజు ఊకంటి గోపాల్ రెడ్డి లడె మోహన్ రావు బొల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం



ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర మరియు ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వాహకులు మిట్టపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించి ఈ సందర్భంగా జరిగిన సదస్సుల అమెరికా నుంచి వచ్చిన ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి గారు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ పర్యావరణ తత్వవేత్త భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి ఆశయాలను విద్యార్థుల్లోకానికి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తూ ఉందన్నారు.ప్రతి ఒక్కరం మన దైనందిన జీవితంలో ప్రకృతి కోసం జీవించాలి ప్రకృతిలోనే జీవించాలి ప్రకృతిని సంరక్షించుకోవాలి అని పిలుపునిచ్చారు.

ప్రపంచ పర్యావరణ సంస్థ స్కూల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు గారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద విద్యార్థి లోకం గళం విప్పాలి భవిష్యత్తు తరాలకి మంచి ఆహారాన్ని మంచి ఆరోగ్యాన్ని విద్యను అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఏ కార్యక్రమం నిర్వహించిన నేను పాల్గొంటూ యువతకు విద్యార్థులకు నిజమైన దేశభక్తి దైవభక్తి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలోనే ఉందని పిలుపునివ్వడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధులు........ హరీష్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో వివిధ గ్రామాలలో సి ఎస్ ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కానీ వాటి అన్నిటికీ భిన్నంగా ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించడం ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమంగా మా సంస్థ భావిస్తుంది మా సంస్థ ఉద్యోగులు మా సమస్య డైరెక్టర్లు తప్పకుండా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు మా వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందని ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని ముందు ముందు మరింత పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ కోసం యువత విద్యార్థులు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర గారు మాట్లాడుతూ రోజుకు సగటున దేశంలో ఆరు నుంచి 20 వేల మంది వివిధ రకాల కాలుష్యం వాయు కాలుష్యం జల కాలుష్యం భూమి కాలుష్యం ధ్వని కాలుష్యం మూలంగా చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు తెలుపుతున్నాయి, ముఖ్యంగా భారతదేశం లాంటి మన అత్యధిక జనాభా ఉన్న దేశంలో ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం మూలంగా అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి నేడు ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో హాస్పటల్లో చేరి మందులతో జీవితాన్ని వెళ్ళగాల్సిన పరిస్థితి ఏర్పడింది దీని నుంచి మనందరం బయటపడాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది ముఖ్యంగా విద్యార్థులు రేపటి భవిష్యత్తు తరాలు గాలిని కొనుక్కునే దయనీయమైన దుస్థితి నుంచి తెలుసుకొని మొక్కలు నాటి అన్ని రకాల కాలుష్యాలను ఓజోన్ లేయర్ పొరను సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల్లో ఒక మీదే ఉంది. ఈ సందర్భంగా దయానంద రావు గారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఉన్న ఆనందం ఉన్నతృప్తి ప్రపంచంలో మరి ఎక్కడ దొరకదు అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు నేడు ఢిల్లీ మహానగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన నగరంగా ఉండడం భారత పౌరులమైన మనందరికీ ఎంతో బాధాకరమైనది ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మనకు తెలిసి తెలియక అనేక రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను వివిధ రకాల ఆహార పదార్థాల ద్వారా తీసుకోవడం మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు మనందరికీ వస్తున్నాయి ముఖ్యంగా చిన్నపిల్లలలో గర్భిణీ మహిళలలో అనేక మానసిక శారీరక వైకల్యాలు మనం చూస్తున్నాం దేశంలో రోజురోజుకీ ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతుంది వీటన్నిటికీ మూల కారణం మనమందరం ప్రకృతికి దూరంగా వికృతికి దగ్గరగా జీవించడం మూలంగా అవుతుంది భవిష్యత్తు తలుచుకుంటేనే భయం వేస్తుంది .అందుకోసం భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ బడులను గుడులను పర్యావరణ పరిరక్షణ సంరక్షణ కేంద్రాలుగా భావిస్తుందన్నారు.ప్రపంచ పర్యావరణ సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఆహార పంపిణీ సలహా మండలి సభ్యులు రిజ్వాన్ అహ్మద్ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం భూతం నుంచి జీవజాతిని మానవజాతిని సంరక్షించుకోకపోతే మన జీవితాన్ని ప్రతిరోజు కూడా మనం డబ్బులు ఇచ్చి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇప్పటికే అనేక రకాల కార్పొరేట్ హాస్పిటల్స్ విచ్చలవిడిగా మందుల మాఫియా దేశంలో పెరిగి పోతుంది అన్ని దేశాలు అన్ని ప్రాంతాలు ప్రజలందరూ కలిసికట్టుగా ఈ కాలుష్య భూతం నుంచి ఎవరికి వారు స్వచ్ఛందంగా కాపాడుకుంటూ ప్రకృతిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు ఆర్ వినోద్ రెడ్డి రామకృష్ణ శంకర్ ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెచ్ఎం నాగభూషణం చారి గారు మరియు పాఠశాల కళాశాల లెక్చరర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వారి హృదయం మీద చేయి వేసి పవిత్ర హృదయంతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈరోజు నుంచి ప్రతిరోజు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రధాన మహోత్సవం నిర్వహించారు విజేతలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి మెమోరియల్ అవార్డుతో సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది.

## తడి పొడి చెత్తను వేరుగా అందించడంపై అవగాహన కల్పించండి



*బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
* సెగ్రిగేషన్ కంపోస్ట్ యూనిట్ల పరిశీలన....

**సాక్ష్యం న్యూస్ (వరంగల్ )06 ఫిబ్రవరి** తడి పొడి చెత్తను వేరుగా అందించడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు.హనుమకొండ లోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో నిర్వహిస్తున్న సెగ్రిగేషన్ (తడి పొడి చెత్త ను వేరు చేయడం) కంపోస్టు యూనిట్లను కమీషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తం గా సమగ్ర సానిటేషన్ విధానాలనుఅవలంబించడానికి ప్రయోగాత్మకంగాహన్మకొండ పరిధి లో 6 ,49 డివిజన్ లను ఎంపిక చేసి అట్టి డివిజన్ లలో వేరు గా చెత్త సేకరణ చేయడం అలా సేకరించిన తడి చెత్త ను మున్సిపల్ గెస్ట్ హౌస్ యందు కంపోస్టు యూనిట్ కు చేర్చడం దానిని ఎరువుగా మార్చడం తో పాటు పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియ రెండు డివిజన్ లలో విజయవంతం ఐతే బల్దియా వ్యాప్తం గా అన్ని డివిజన్ లలో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ సానిటరీ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్ శ్యామ్ రాజ్ అనిల్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" సెమినార్



లయోలా అకాడమీలో నిర్వహణ

**హైదరాబాద్, ఆల్వాల్:** వింగ్స్ మీడియా మరియు జీ5 మీడియా గ్రూప్, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత, పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు. రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు.21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ, సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా, అన్ని విద్యా నేపథ్యాల నుండి వచ్చిన వారికి సాధ్యమే అని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్లో రాణించగలరని చెప్పారు.ఈ సందర్భంగా, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ N.B. బాబు S.J ఆవిష్కరించారు.సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ శ్రీ సరశ్చంద్ర, డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), శ్రీమతి భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా) తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ, డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. వింగ్స్ మీడియా మరియు జీ5 మీడియా తరఫున శ్రీ గిరి ప్రకాష్, శ్రీ గణేష్ హాజరయ్యారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తెల్లాకుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ ఫిబ్రవరి 7 (సాక్ష్యం)** కోదాడ రైస్ మిల్ అభివృద్ధికి కృషి చే స్తానని తెల్లాకుల వెంకటేశ్వర్లు శుక్రవారం అన్నారు. కోదాడ రైస్ మిల్ అధ్యక్షుడిగా తెల్లాకుల వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకు న్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒకరికి చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.ప్రతి మిల్లు యాజమాన్యాల సమ స్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృ షి చేస్తానని తెలిపారు. రైస్ మిల్లుల అభివృద్ధికి తోడ్పాటు అంది స్తానని తెలిపారు.

## నేడు మెదక్ పట్టణంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం

* సమ్మర్ యాక్షన్ ప్లాన్ నేపథ్యంలో మెయింటెనెన్స్ పనులు
* మెదక్ పట్టణ ట్రాన్స్కో ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ నవీన్

సాక్ష్యం (మెదక్ ప్రతి నిది) జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా నాణ్యమైన విద్యుత్తును అందించడచంతో పాటు వేసవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పట్టణంలోని విద్యుత్తు సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్, ఇతర పనులు చేయడంతో పాటు పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, ఆయా పనులు చేపట్టనున్నందున మెదక్ పట్టణంలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్ బాబు, పట్టణ ఏఈ నవీన్ శుక్రవారం ఒక ప్రకనలో తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు సహకరించాలని ఏడీఈ మోహన్ బాబు, ఏఈ నవీన్ కోరారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**కోదాడ ఫిబ్రవరి 7 (సాక్ష్యం)** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి అని నియోజకవర్గ గిరిజన నాయకులు అన్నారు.శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో సైదా నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ గిరిజన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈనెల15వ తేదిన సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొని ఆటపాటలు నృత్యాలతో సంత్ సేవలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో మండలాల వారీగా గిరిజన నాయకుల అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం 15 మంది కమిటీ సభ్యులను ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమంలో హాజీ నాయక్, పద్మబాయి,రాము, బానోతు అంబేద్కర్, బానోతు నందలాల్, రాజు నాయక్, స్వామి నాయక్,శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది.ఆలయ శాశ్వత ఛైర్మన్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఆభినవ్ రెడ్డి,ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి, కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు,వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యానారాయణ,వెంపటి. కృష్ణమూర్తి, మచ్చా వెంకట నర్సయ్య,బోడ రూపా నాయక్ ,వెరమరెడ్డి నర్సింహారెడ్డి,తల్లాడ మురళి,ఉప్పల కృష్ణ మూర్తి, కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి, గుండగాని బాబురావు, గూడూరు నాగేశ్వర్ రావు,వుల్లి విద్యారాణి, బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.

## అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి




* కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**మహబూబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 సాక్ష్యం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఆరులైన పేదలందరికీ వృద్ధాప్య వితంతు వికలాంగుల వృత్తిదారుల పెన్షన్లు తక్షణమే మంజూరు చేసి పేదలని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 7న మరిపెడ మండలం తాళ్లవకల్లు గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం రాజన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 13 నెలలు గడిచిన ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అన్ని రకాల పెన్షన్లు కొత్తవి మంజూరు చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు కౌలు రైతుల రుణాలు దళితులకు అంబేద్కర్ అభయ హస్తం క్రింద 12 లక్షలు భూమి లేని వ్యవసాయ కార్మికులకు వేట 12000 ఎలాంటి శర్తులు లేకుండా ఇవ్వాలని రాజన్న డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారి ఆందోళన పోరాటాలు చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో కలం చర్ల ఐలయ్య మల్లయ్య నాగమ్మ వీరమ్మ గంగమ్మ లచ్చుమ్మ రాములమ్మ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీకి ఎన్నిక

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగిన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఐదుగురు నాయకులు రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక కావడం జరిగింది. ఇందులో బి నరసింహారావు (కె.యు. రీసెర్చ్ స్కాలర్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, అలువాల నరేష్ (ఎమ్మెస్సీ సైకాలజీ, కె.యు) వరంగల్, కావ్య(కె.యు.) బొట్ల రాకేష్ (జే.ఎన్.టి.యు.హెచ్) మహబూబాబాద్, పి.అనూష ( కె.యు) లు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా దేశంలోని విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన సమాన విద్య సాధన కోసం, విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల రద్దు కోసం,ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణే ధ్యేయంగా, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. దేశానికి ప్రమాదకరంగా మారిన కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామని, విద్యార్థుల్లో ప్రగతిశీల భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచనలనుపెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి, ప్రతి ఒక్క రీసెర్చ్ స్కాలర్ కు ఫెలోషిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను, మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 10% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీలోకి ఎన్నిక అయ్యేందుకు సహకరించిన పి.డి.ఎస్.యు. జాతీయ నాయకులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లతో పాటు ప్రస్తుతం నూతన రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ , ప్రధానకార్యదర్శి ఎస్. అనిల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దామరవంచ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అస్వస్థత



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** మహబూబాబాద్ జిల్లా గూడూరుమండలం దామరవంచ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులకు వాంతులు విరేచనాలు కావడం తో గమనించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు గురువారం సాయంత్రం స్నాక్స్ సమయంలో గుడాలు తీసుకొని రాత్రి భోజనం చేసిన తర్వాత నిద్ర పోయామని తెల్ల వారు జామున కడుపులో నొప్పి వాంతులు విరోచనాలు అవుతున్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలుపగా వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.

గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపి స్తున్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 7:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాం ను సందర్శన చేసారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీల్లను పరిశీలించి, గోదాములో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును సి.సి.టివి ద్వారా తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07):** ఆశ్రమ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ ఆశ్రమ గురుకుల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలు, మరుగుదొడ్లు, వంటగది పరిశీలించారు. అనంతరం ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్నారా , ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డార్మెటరీ డోర్లు మరియు కిటికీలు, త్రాగునీటి సమస్యలు, ఎలక్ట్రికల్ సమస్యలు పరిష్కరించడానికి తగిన ప్రణాళికల అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. డార్మెటరీ హాల్లో దోమలు రాకుండా జాలి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడ పై కంచ ఏర్పాటు చేయాలని దానికి అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యత లేని పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని అన్నారు. పాఠశాలలు వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు.నాణ్యమైన విద్య, మెనూ సక్రమంగా అందించాలని అన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం అందరి బాధ్యత అని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోదించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు భద్రు , సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంతకాలం బడుగులు బానిసలే



బీసీ రాజ్యాధికార సమితి
రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ గౌడ్

**మహబూబాద్ (సాక్ష్యం న్యూస్ ):** రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం బీసీ,బడుగు బలహీన వర్గాలు భానిసత్వమే అవుతుందని మహాత్మా జోతి బా పూలె నేషనల్ అవార్డు గ్రహీత సామజిక వేత్త బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ,మహబూబాబాద్ జిల్లా మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. మహబూబాద్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికే సమగ్ర కుల గణన చేపట్టారన్నారు.కుల గణన రాహుల్ గాంధీ తెలంగాణ లో కుల ఘణన సమగ్రంగా చేయాలనీ ఆదేశిస్తే కుల గణన తప్పుల తడక గా చేపట్టారన్నారు. ఈ డెడికేషన్ కమిషన్, డెడికేషన్ గా చేయలేదు .కుల ఘననా సమర్థవంతంగా జరగలేదన్నారు.ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్స్ కాపాడడానికే ఓసీ జనాభా 6%వున్నా జనాభా ను 13.31% తప్పుగా చూపిస్తున్నారని విమర్శించారు. వాళ్ళ ఆస్తులు ఎక్కడ బయట పడుతాయో అని ఓసీ వర్గాలు సర్వే లో పాల్గొనలేదన్నారు.ఇది ఒక రాజకీయ కుట్ర అని అన్నారు.78సంవత్సరాలనుండి బీసీ లను అన్ని ప్రభుత్వాలు మోసం చేసి, దగా చేసి కొన్ని వర్గాలు మాత్రమే ఫలితం పొందుతున్నాయన్నారు.ఇకనైనా బీసీ లు ఆధిపత్య కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీసీ లు ఎస్టీ , ఎస్ సీ మైనార్టీ వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాదించాలన్నారు. అన్నిటికి పరిస్కారం రాజ్యాధికారమేనని, ఏ రాజకీయ పార్టీ అయినా ఆధిపత్య వర్గాలదే పై చేయిగా ఉందన్నారు. మండల్ కమిషన్, మురళీదార్ కమిషన్, 52%బీసీ జనాభా ఉందని చెప్పాయి,2014లోనే 52%వున్నా జనాభా 2024లో 46%నికి ఎలా తగ్గుతారన్నారు.తెలంగాణ లో ఓసీ కులాల జనాభా 6%ఉంటే 13.31%చూపిస్తున్న కొమ్ము కాసే వర్గాలు, కుల ఘనా సర్వే లో పాల్గొనలేదన్నారు. కానీవారిని 13.31% చూపించారు. బీసీ కుల ఘననకు, రెడ్డి మంత్రి చైర్మన్ గా ఉంటాడా అని ప్రశ్నించారు.శాసనసభలో బీసీ ఎమ్మెల్యే లు మాట్లాడక పోవడం బానిసత్వానికి నిదర్శనమన్నారు.విద్య, ఉద్యోగ లో కూడా మా వాటా ప్రకారం రిజర్వేషన్స్ ఇవ్వాలని ,చట్టసభలలో కూడా మా జనాభా దమాషా ప్రకారం చట్ట సభలలో రాజకీయ రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్, అధికార ప్రతినిధి జంపన్న, దొంతు శ్రవణ్, శ్రీను, సతీష్, వీరన్న బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (ఫిబ్రవరి 07):** గోడౌన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు .గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరిండెంట్లు రంగ ప్రసాద్, ధారా ప్రసాద్, సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

## యదేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07);**కరకగూడెం మండలంలోవాల్టా చట్టానికి విరుద్ధంగా పెదవాగులో విపరీతంగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు అన్నారు .శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని వాటిని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీలో ఇసుక కూపన్లా విధానాన్ని తీసుకురావాలని అన్నారు. మండల కేంద్రంలోని పెదవాగులో అక్రమ ఇసుక వ్యాపారము గోదావరి ఇసుక ర్యాంపుల స్థాయిలో జరుగుతున్నాయని ఇంత పెద్ద ఎత్తున ఇసుక తోలకాలు జరుగుతున్న ఏ అధికారి కూడా పట్టనట్టుగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో స్థానికంగా ఇళ్ల నిర్మాణం కొరకు స్థానిక అవసరాల రీత్యా ఇసుక తోలుకునేవారని, అది నేడు పెద్ద ఎత్తున ఇసుక వ్యాపారంలా మారిపోయిందని అన్నారు.ఈ ఇసుక తోలకాలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తక్షణమే ఇసుక తోలకాలను ఆపివేసి , పంచాయతీలలో ఇసుక కూపన్లు విధానం అమలు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మెరుగైన విద్యాబోధన సరైన వసతి సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి 7 ఫిబ్రవరి సాక్ష్యం:** హాస్టల్లో .నిద్ర చేయడంతో విప్లవాత్మక మార్పులు తథ్యం నాణ్యమైన గుణాత్మక విద్య, నూతన మెనూ పగడ్బందీగా అమలు శుక్రవారం రాత్రి మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో.జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులం లో రాత్రి బస మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెరుగైన విద్యా బోధన సరైన వసతులు సౌకర్యాలు విద్యార్థులు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకులంలో కలెక్టర్ రాత్రి బస చేశారు.అంతకుముందు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలుతెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్ రూమ్, భోజనం తయారీ చేసే విధానాన్ని పర్యవేక్షించారు.అనంతరం విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసిన కలెక్టర్.. వారికి తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు గిరిజన గురుకులంలో 540 విద్యార్థులు వసతి పొందుతున్నారని జిల్లాలో హాస్టల్లోని భోజన నాణ్యత మెరుగైందని,విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన తెలిపారు. ప్రస్తుతం105 హాస్టల్లో మెరుగైన వసతులు ఉండేలా జిల్లా అధికారులు అంతా పనిచేశారని, జిల్లాస్థాయిలో అయ్యే వసతుల ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని త్వరలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు పని చేస్తున్నామని తెలిపారు. విద్యలో అత్యంత వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇటు ఉపాధ్యాయులకు విద్యా బోధనపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడి జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్, శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ వో గా బాధ్యతలు స్వీకరించిన తేజస్విని



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07);** ఏడుల్లబయ్యారం ఇన్చార్జ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా తేజస్విని శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్చార్జి ఎఫ్ ఆర్ వో గా కొద్దిరోజులు మణుగూరు ఎఫ్ఆర్ఓ ఉపేంద్ర విధులు నిర్వహించారని తెలిపారు.కొద్దిరోజులు సెలవు పై వెళ్లిన ఆమె ఏడుల్ల బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.

## యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి..

* ఐటిడిఏ పిఓ రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 077);** నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు .శుక్రవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ఐటీడీఏ గిరిజన నిరుద్యోగ యువకులకు పలు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి కోసం పలు ఇన్సూరెన్స్ కంపెనీలు, ఐటీసీ ప్రథమ సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్లో రెండు నెలల ఉచిత భోజన వసతితో శిక్షణ ఇస్తారని అన్నారు. ఆసక్తి గల యువతీ యువకులు ఈనెల 12న ఉదయం 9 గంటలకు యూత్ ట్రైనింగ్ సెంటరులో హాజరుకావాలని ఆయన తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసిన అధికారులు..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (ఫిబ్రవరి 07 );** బూర్గంపాడు మండల కేంద్రంలో అక్రమంగా నిర్మాణాలు చేసిన వారికి గ్రామపంచాయతీ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా 37 మందికి ఆర్ అండ్ బి అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. మరలా 25 మందికి నోటీసులు జారీ చేశారని అన్నారు.నోటీసులకు స్పందించి అక్రమ నిర్మాణాలు ,డ్రైనేజీ ఆక్రమణలు తొలగించని ఎడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటేలో పాలమూరు విద్యార్థికి బంగారు పతకం

**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 7:** విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. శుక్రవారం జరిగిన పోటీల్లో అండర్-10 ఏళ్ల విభాగంలో జిల్లా కేంద్రంలోని అల్ నూర్ పాఠశాల విద్యార్థి హుమేరాబేగం కటా గ్రీన్ బెల్టు లో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. మలేషియాకు చెందిన మాస్టర్ అనంతన్, శ్రీలంక మాస్టర్ పురుషోత్తం. నేపాల్ మాస్టర్ మితిలేష్ హైదరాబాద్ మాస్టర్ రవీందర్, ఆస్ట్రేలియా మాస్టర్ డానియల్, చెన్న మాస్టర్ ఉషా, ముంబాయి మాస్టర్ దేవ్ ఆనంద్ చేతులమీదుగా బంగారు పతకం. సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. పతకం సాధించిన విద్యార్థిని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కింగ్ షోటోకాన్ కరాటే ప్రతినిధులు లక్ష్మణ్, చెన్న వీరయ్య, బాలు మహేందర్ నాయక్, తిరుపతయ్యతోపాటు కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ అభినందించారు.




## పెన్షనర్లకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలి...



* జేఏసీ మారం
శ్రీనివాస్ మిర్యాలగూడ డివిజన్

**ఫిబ్రవరి 07 (సాక్ష్యం న్యూస్)** పెన్షనర్లకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల కార్యాలయంలో జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఆంజనేయులు, షఫీ, విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తుముల నారాయణ, నామిరెడ్డి దయాకర్ రెడ్డి, సల్మాన్, గుడిసెల ముత్తయ్య, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాల పై సర్వీస్ పూర్తి చేసుకుని ఆ సర్వీసులో ఇన్కమ్ ట్యాక్స్ కూడా చెల్లించి రిటైర్ అయిన తదుపరి వారి సర్వీస్కు పరిహారంగా కొంత మొత్తం జీవన భృతిగా చెల్లిస్తారు పెన్షన్ అనగా ఆదాయం కాదు ఆదాయం కానప్పుడు ఆదాయపు పన్ను ఎలా రికవరీ చేస్తారు ఆదాయం అంటే ఉద్యోగుల జీతాలు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు ఇవన్నీ ఆదాయం క్రింద వస్తాయి, కానీ ఉద్యోగ జీవిత కాలం ప్రభుత్వాల కోసం సేవ చేస్తే రిటైర్ అయిన పిదప జీవనం గడుపుటకు ఇచ్చే భృతిని, ఆదాయంలో క్రింద ఎలా చూస్తారు కావున గౌరవనీయులైన కోర్టులు ఈ విషయంలో స్పందించి సుమాటో గా స్వీకరించి ప్రభుత్వాలకు పెన్షన్లు ఆదాయంలో క్రింద లెక్కించ వద్దని ఆదేశాలు ఇవ్వాల్సిందిగా గౌరవనీయులైన కోర్టులను మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి రిటైడ్ ఉద్యోగస్తులకు ఇన్కమ్ ట్యాక్స్ రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తు పత్రిక మీడియా ద్వారా తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో భాగంగా కర్ర రామ్ రెడ్డి, వనం పర్వతాలు, రాంబాబు, వీరభద్రరావు, శివ, రాజేశ్వరరావు, రవీందర్, రాంబాబు, ఈసుమియా సత్తార్, కృష్ణారావు, మురళీధర్ రావు, నరసింహారావు, రామారావు, కరుణాకర్ రెడ్డి.

## అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ



**సాక్ష్యం (పాపన్నపేట)**పాపన్నపేట మండల కేంద్రంలోని శుక్రవారం నాడు నార్సింగి గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు గురు స్వాములు శివస్వాములు మహా పడిపూజకు ప్రాప్తులై ప్రత్యేకంగా శివపార్వతులకు పల్లకి సేవ ద్వాదశ కలశాలతో మహా రుద్రాభిషేకం 108 కలశాలతో పార్ధవ శివ స్వామి చేత పార్ధవ లింగానికి అభిషేకం జరుపబడింది.

ఈ కార్యక్రమంలో గురు స్వాములు సదానంద స్వామి సంగారెడ్డి స్వామి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శివ స్వాములు ప్రజా ప్రతినిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



విద్యార్థులకు బోధన,మెనూ అంశాలపై ఆరా తీశారు

**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం 7:** విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి అవగాహన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూటౌన్ ఎస్.ఎస్.గుట్ట ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు బోధన,మెనూ అంశాలపై అడిగి తెలుసుకున్నారుపరిసరాల ను,వంట గది,స్టోర్ రూం పరిశీలించారు. వంట గది,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాల వెనుక ఉన్న పార్క్ నుండి పాఠశాల లోకి ప్రవేశించే దారి ని మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.తొలుత 9 వ తరగతి విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలు బోధన, వారి లక్ష్యాలు గురించి తెలుసుకున్నారు.ఇంగ్లీష్ టెక్స్ బుక్ లో పాఠ్యాంశాలు విద్యార్థులతో పఠనం గావించారు.పఠనం తో పాటు పూర్తిగా విషయం పట్ల అవగాహన చేసుకోవాలని అన్నారు.10 వ తరగతి ఇంగ్లీష్,ఉర్దూ మీడియం తరగతి గదులను సందర్శించి విద్యార్థినీ,విద్యార్థులతో మాట్లాడారు. ప్రత్యేక తరగతులు నిర్వహణ,సాయంత్రం స్నాక్స్ గురించి,భవిష్యత్ లో జీవితం లో కెరీర్ గురించి అడిగి తెలుసుకున్నారు.

## జాతరలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 07(సాక్ష్యం):** జాతర లో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలిని అన్నారు.ములుగు జిల్లా, ఏటూరు నాగరం మండలం,కొండాయి గ్రామంలో ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఎంఆర్ఒ, ఆర్డిఒలు పరిశీలించారు. తదినతరం కొండాయి గ్రామం, మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు (సారలమ్మ ప్రధాన పూజారి) సమక్షంలో గోవిందరాజుల దేవాలయాన్ని సందర్శించి దర్శనం చేసుకొని, గద్దెల వద్దకు వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశించి వేగవంతంగా చేయాలని,అదేవిధంగా జాతర సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని,పూజరులకు అధికారులకు ఆదేశించారు.

కొండాయి గ్రామం, మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు(సారలమ్మ ప్రధాన పూజారి) సమ క్షంలో గోవిందరాజుల దేవాలయాన్ని సందర్శించి దర్శనం చేసుకొ ని, గద్దెల వద్దకు వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశించి వేగవంతంగా చేయాలని,అదేవిధంగా జాతర సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని, పూజరులకు, అధికా రులకు, స్థానిక కార్యదర్శికి,యూత్ కు,షానిటేజర్ టీమ్ కు,సిబ్బం దులకు తెలియజేయడం జగినది.

## భూమిని కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలి..

* విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి..
* ఎకరాకు రూ. 40 లక్షలు ప్రకటించాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07);** భూమిని కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని రామానుజవరం ,తిర్లాపురం ,మణుగూరు, గ్రామస్తులు అధికారులను కోరారు. శుక్రవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో భూసేకరణ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ ,సింగరేణి అధికారులు,ప్రభుత్వ ఉన్నతాధికారులు, భూసేకరణ బాధిత రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూమిని కోల్పోయే ప్రతీ కుటుంబానికి సింగరేణి సంస్థలో ప్రభుత్వ ఉద్యోగ హామీ ఇవ్వాలన్నారు. గిరిజనులకు, గిరిజనేతరులకు సమానంగా ఉద్యోగాల కల్పించాలని, 2003భూసేకరణ చట్టం పిసా ,చట్టం ప్రకారం గి రిజనులకు , గిజనేతరులకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.భూమి మాత్రమే తీసుకుని నిరుపేదలుగా మారుతున్న రైతులకు ఎ కరాకు రూ 40 లక్షల పరిహారం అందించాలన్నారు. రైతుల భవిష్యత్తును ధ్వంసం చేసే ఎటువంటి ఒప్పందాలనూ అంగీకరించబోమని తెలిపారు. రైతుల పిల్లల భవిష్యత్తు కోసమే మా భూములు? అయితే వారికి ఉచితంగా విద్య, స్కాలర్షిప్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.ప్రభుత్వం మా భూమిని తీసుకోవాలంటే గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.అధికారుల హామీ ఇస్తున్న రైతులలో అసంతృప్తి పెరుగుతుందన్నారు .అనంతరంభూసేకరణ అధికారి సుమ భూసేకరణ బాధితుల డిమాండ్లను పరిశీలిస్తున్నామని, అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



## వాడ బలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 07 (సాక్ష్యం):** రాష్ట్ర కమిటీ మేరకు శుక్రవారం మంత్రి సీతక్క ఆధ్వర్యంలో వాడ బలిజ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.వారి సమస్యల గురించి మంత్రి సీతక్కకి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన కుల పెద్ద గార పోశాలు, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్, ఏటూర్ నాగారం మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ, కన్నా గూడెం యూత్ అధ్యక్షులు బోట నాగేష్, రాంనగర్ అధ్యక్షులు గార శ్రీనివాస్, గార అచ్యుత్, కర్ల తరుణ్, రామదాస్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ సెంటర్ని సద్వినియోగం చేసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07);** ఉచిత కోచింగ్ సెంటర్ ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ అధి కారిని ఇందిర అన్నారు .శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులకు ఆర్ ఆర్ బీ. ఎస్ ఎస్ సీ బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ పౌండేషన్ కోర్సు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఈ నెల 15 నుండి శిక్షణ తరగతులు ప్రారంభమౌతాయని తెలిపారు. ఈ శిక్షణ నాలుగు నెలలు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన అబ్యర్థులకు బుక్స్ ఫండ్ , ప్రతినెలా స్టైపుండ్ ఇవ్వనున్నట్లు తెలి పారు, తల్లి దండ్రులు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలు లోపు ఉండాలని పేర్కొన్నారు.

అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ఆఫ్ రిసెర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14వరకు బీసీ స్టడీ సర్కిల్లో జరుగుతుందన్నారు .పూర్తి వివరాలకు 9573859598, 94419 31359, నంబర్లో లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం లో సంప్రదించాలని ఆమె సూచించారు.

## మాఘ మాసంలోనే అత్యధిక వివాహాలు.. ఎందుకంటే..

మాఘమాసం అంటేనే.. శుభకార్యాల మాసం అని అర్థం. ఈ మాసంలో అత్యధికంగా వివాహాలు జరుగుతాయి. ఈ మాసంలోనే ఇన్ని వివాహాలు జరగడానికి కారణం ఏమిటంటే..మాసాలు పన్నెండు ఉన్నా.. వాటిలో అత్యంత పవిత్రమైనవి శ్రావణం, కార్తీకం, మార్గశిరం, మాఘ మాసాలు. ఈ మాసాలు అత్యంత శ్రేష్టమైనవి. ముఖ్యంగా మాఘ మాసంలో సూర్య భగవానుడిని ఆరాధిస్తే.. అరోగ్యం కుదుట పడుతోంది. అంతేకాదు.. ఈ మాఘమాసం శుభకార్యాలు అనువైన మాసం. ఈ మాసంలో వసంత పంచమి, రథ సప్తమి, భీష్మ ఏకాదశి, శివరాత్రి పర్వదినాలు వస్తాయి.

ఉత్తరాది పుణ్యకాలంలో వచ్చే ఈ మాసంలో శ్రీమహా విష్ణువును పూజిస్తే మంచిదని శాస్త్ర పండితులు చెబుతారు. అలాగే ఈ మాసంలో నదీస్నానం చేస్తే శ్రేష్టమని వారు స్పష్టం చేస్తారు. ఇక ఈ నెలలో వచ్చే మాఘ పౌర్ణమి ఎంతో విశిష్టమైనదంటారు. మాసంలో ఈ ఒక్క రోజు అయినా.. సముద్ర స్నానం చేసి హరిహరాదులను పూజించిన వారికి మోక్షం తప్పక లభిస్తోందని పెద్దలు పేర్కొంటారు.ఈ మాసం శుభకార్యాలకు నెలవు. ముఖ్యంగా వివాహాలు, అక్షరాభ్యాసాలు, నామకరణాలు, గృహప్రవేశాలు.. ఇలా ఏ శుభకార్యం చేసిన మంచిదంటారు. అంతేకాదు.. ఇతర మాసాలతో పోలిస్తే.. ఈ మాఘ మాసంలో బలమైన మూహూర్తాలు ఉంటాయని శాస్త్ర పండితులు ఉవాచ. ఈ సమయంలో వివాహాలు జరిపిస్తే.. వైవాహిక జీవితం ఆనందంగా సాగుతోందని చెబుతారు. ఈ నేపథ్యంలో ఈ మాసంలో వివాహలు జరిపేందుకు అత్యధికులు ఆసక్తి చూపిస్తారు.

చదువుల తల్లి సరస్వతి జన్మదినం వసంత పంచమి. అలాగే లోకానికి ప్రత్యక్ష నారాయణుడు అయిన సూర్య భగవానుడు జన్మదినం రథ సప్తమి ఈ మాసంలో వస్తాయి. అలాగే ఈ లోకానికి విష్ణు సహస్ర నామాలను అందించిన పంచమ వేదంలో కృురు వృద్ధుడు భీష్మ పితామహుడు.. ఏకాదశి రోజు శివైక్యం చెందారంటారు. ఇక మాఘ మాసంలో ప్రతి ఆదివారం సూర్య భగవానుడిని ఆరాధిస్తే.. శ్రేయస్కరమని అంటారు.కార్తీక మాసంలో కార్తీక పురాణం ఎలా పటిస్తామో.. అలాగే మాఘ మాసంలో మాఘ పురాణాన్ని 30 రోజుల పాటు పారాయణం చేయాలి. మాఘ మాస మహిమలను వివరించే మాఘ పురాణాన్ని నిత్యం పారాయణం చేయడం వల్ల సకల పాపాలు నశిస్తాయని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు.ఈ మాసంలోనే మహా శివరాత్రి వస్తుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం 9.48 గంటల వరకు త్రయోదశి ఉంది. అనంతరం చతుర్ధశి ఘడియలు ప్రారంభమువతాయి. ఇక ఫిబ్రవరి 27వ తేదీ గురువారం ఉదయం 8.43 గంటల వరకు చతుర్ధశి తిథి ఉంది. అయితే సూర్యోదయాన్ని తిథిని పరిగణలోకి తీసుకొంటాం. దీంతో ఫిబ్రవరి 27వ తేదీ శివరాత్రి జరుపుకోవాలి. కానీ లింగోద్భవ సమయానికి చతుర్ధశి ఉండడం ముఖ్యం కాబట్టి ఫిబ్రవరి 26వ తేదీ బుధవారమే శివరాత్రి అని శాస్త్ర పండితులు సైతం పేర్కొంటున్నారు.



## చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే... మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం.

**9న వరాహ ద్వాదశి :**

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే... మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం. మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడకోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదుర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే... భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవంతుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్నవారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగా మహా విష్ణువు అవతరించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**

శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త హరేకృష్ణ ఉద్యమ సంస్థాపకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ... ''సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భారరహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారిపోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని



పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. ''ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను'' అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

**శాశ్వతమైన ఆనందం కోసం...**

జీవితంలోని చిట్టచివరి క్షణంలో చేసే భగవన్నామ స్మరణ గురించి శ్రీకృష్ణుడు వివరించాడు. ''ఏ వ్యక్తి తన చిట్ట చివరి క్షణంలో దేనినైతే తలుస్తాడో, దాని ఆధారంగానే ఆ వ్యక్తి తదుపరి జన్మ నిర్ణయం అవుతుంది. దేవతలను తలిస్తే దేవ లోకాన్ని చేరుతారు. తమ పూర్వీకులను తలిస్తే పితృలోకాలకు చేరుకుంటారు. శ్రీహరిని లేదా నారాయణుణ్ణి లేదా శ్రీకృష్ణుణ్ణి తలచుకుంటే... ఆ దేవాదిదేవుడి దివ్య ధామాన్ని తప్పకుండా చేరుకుంటారు'' అని చెప్పాడు. భగవద్ధామం ఒక్కటే శాశ్వతమనీ, భౌతిక ప్రపంచంలోని మిగిలినవన్నీ తాత్కాలికమేననీ భగవద్గీత వివరిస్తోంది. శాశ్వతమైన ఆనందాన్ని పొందాలన్నదే అందరి ఆకాంక్ష. అయితే అది భగవద్ధామాన్ని చేరినప్పుడు మాత్రమే నెరవేరుతుంది. జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే... మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా : డాక్టర్ సత్యశారద

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 07)

వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ రూ ఐదు లక్షల ఉచిత



ప్రమాద బీమా పత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారన్నారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు, తదితరులు , పాల్గొన్నారు.

# డాక్టర్లు సమయపాలన పాటించాలి

### ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిబి రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,(ఫిబ్రవరి 07)

మారుమూల ప్రాంత పీహెచ్సీలలో పనిచేసే డాక్టర్లు ,సిబ్బంది సమయపాలన పాటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా పలకరించి వారికి వైద్య చికిత్సలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.



రాహుల్ అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండలంలోని మోరంపల్లి బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రంలోని ఓపి ,డెలివరీ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.రోగులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పు వలన వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. పీహెచ్సీకి వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పీహెచ్ సి లోనే సరి అయిన వైద్యం అందించేలా చూడాలని, రోగనిర్ధారణ పరీక్షల కొరకు బయట ల్యాబ్ లకు ఎవరిని రెఫర్ చేయకూడదని, రోగ నిర్ధారణ పరీక్షలు కూడా పి హెచ్ సి లోనే చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్ళమని ఎవరిని ప్రోత్సహించకూడదని, రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని, గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సిజేరియన్ ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, నార్మల్ డెలివరీల సంఖ్య పెరగాలని, ఆసుపత్రిలో పాము కాటు, కుక్క కాటు,ఇతర జబ్బులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు బయట మందులు కొనుగోలు కొరకు ఎవరిని పంపకూడదన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, పీహెచ్సీ డాక్టర్లు సాహితి, మధుబాల , వైద్య సిబ్బంది తదితరులు , పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 07 (సాక్ష్యం):

ములుగు మండలం లోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన ములుగు సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు కూతురి కర్ణ వేదన కార్యక్రమానికి అదే విధంగా జంగాల పల్లి లో రెడ్ మిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన మంత్రి



వర్యులు సీతక్క గోవిందరావుపేట %ఖా=% గార్డెన్ లో సమ్మిరెడ్డి కూతురి వివాహానికి ఏటూరునాగారం యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండారి లక్ష్మణ్ బాబు (లక్కీ) వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలి

### మాత శిశు మరణాలను తగ్గించడానికి వైద్యులు సహకరించాలి

### గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి గర్భం దాల్చిన వారికి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలి

### అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ పిబ్రవరి 07(సాక్ష్యం న్యూస్):

మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.



శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా, ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని చెప్పారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను ఆమె వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ......మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలని ఆమె కోరారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టే విధంగా చూడడంతో పాటు, గర్భిణి స్త్రీ సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన తర్వాత గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రసవం కష్టం





అయ్యే కేసులు, కవల పిల్లలు ,హై రిస్క్ కేసులను మాత్రమే జి జి హెచ్,ఏరియా ఆసుపత్రులకు పంపించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# కొనసాగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ

నల్గొండ పిబ్రవరి 07(సాక్ష్యం న్యూస్):

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల



నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు. వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్. సుందర రాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తం రెడ్డి ,డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న,



జంగిటి కైలాసం, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని ఆమె వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తాగవ్వకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహించాలి

నల్గొండ పిబ్రవరి 07(సాక్ష్యం న్యూస్):

వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే



నిర్వహించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ మరియు వరంగల్ -ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో వరంగల్- ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో, మైక్రో అబ్జర్వర్లు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. వారి వివరాలు అన్నింటి పట్ల పి ఓ ఏ పి ఓ లుఅవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలెట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ నాన్ స్టాచ్యుటరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు. ఆర్డిఓ నల్లగొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డ, ఎల్డిఎం శ్రామిక్, ఎన్నికల శిక్షకులు కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 07)

వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథామణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం ఏడూళ్ల బయ్యారం, ఎల్సిరెడ్డిపల్లి తదితర గ్రామాల వ్యవసాయ కూలీలు నిర్వహిస్తున్న ఆందోళన కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు రోజు కూలీ రూ.300 లు రైతులు చెల్లించే వారని, ఇప్పటి వరకు రైతులు, కూలీలు సమన్వయంతో పని చేసుకునేవారని అన్నారు. వేరే గ్రామాల నుండి, వలస ఆదివాసీలను పోటీగా తీసుకొని వచ్చి రూ.250 లు మాత్రమే



చెల్లిస్తామని అనడంతో స్థానిక వ్యవసాయ కూలీలల్లో ఆందోళన మొదలైందన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వ్యవసాయ కూలీలు ఈరోజు ఉన్న నిత్యవసర సరుకుల ధరల దృష్ట్యా రూ .250లతో ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ప్రభుత్వ జీవో ప్రకారమే వ్యవసాయ కూలీలకు రోజు కూలీ రూ.385 రూపాయలు చెల్లించాలని అన్నారు. వారు చెల్లిస్తున్న. రూ .300 కూడా తక్కువే అయినప్పటికీ రాజీపడి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని అది కూడా తగ్గించి రూ.250 మాత్రమే చెల్లిస్తామని అనడం సరి అయింది కాదన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే ప్రభుత్వంపై పోరాడాలి కానీ వ్యవసాయ కూలీల వేతనాల్లో కోత పెట్టడం సరైనది కాదన్నారు.వ్యవసాయ కూలీలు కూడా ఆవేశం తో తొందర పడకుండా ఆలోచనతో, ఐక్యంగా నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# మెడికల్ కాలేజీ సమీపంలో గంజాయి స్వాధీనం

నర్సంపేట ఫిబ్రవరి7 (సాక్ష్యం న్యూస్ ): నర్సంపేట పట్టణం పాకాల రోడ్డు సమీపంలోని మెడికల్ కాలేజీ దగ్గరలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నర్సంపేట సీఐ రమణమూర్తి కథనం



ప్రకారం.. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన నోముల హరిప్రసాద్ ఫొటో గ్రాఫర్ గా పని చేసేవాడు. జల్సాలకు అలవాటుపడిన హరిప్రసాద్ సంపాదన సరిపోకపోవడంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చేలా గంజాయి కొని అమ్మాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనికి నర్సంపేటకు చెందిన స్నేహితుడు జక్కుల అజయ్ సహాయం తీసుకున్నాడు. చాలా చోట్ల గంజాయి కోసం తిరిగిన అనంతరం ఒరిస్సా వెళ్లి గంజాయిని నర్సంపేటకు తీసుకొచ్చారు.

పాకాల రోడ్డు వైపున ప్రభుత్వ మెడికల్ కాలేజీ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై అరుణ్ ని చూసి ఇద్దరు వ్యక్తులు బైక్ వదిలి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఒకరు పారిపోగా హరిప్రసాద్ పట్టుబడ్డాడు. అతని దగ్గర మూడున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దాని విలువ రూ.87 వేలు ఉన్నట్లు అంచనా వేశారు. ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వ్యక్తిని అజయ్ గా గుర్తించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

## వివేకాను చంపించిన జగన్: దస్తగిరి

విజయవాడ,సాక్ష్యం ఫిబ్రవరి 7:
జగన్ వివేకాను చంపించి నారాసుర చరిత్ర అని రాశారని ఈ కేసులో అప్రూవర్గా మారిన దస్తగిరి సంచలన వ్యాఖ్యలు. శుక్రవారం ఆయన కడప జైల్లో విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'వైసీపీ హయాంలో జైల్లో ఉన్న నన్ను చాలా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో నన్ను ఇబ్బందిపెట్టిన వాళ్లపై కేసు పెట్టాను. వికేకాను జగన్ చంపించారు. త్వరలోనే అన్ని నిజాలు బయటకి వస్తాయి. ' అని తెలిపారు.

## ఫిబ్రవరి 10, 11, 12,13 తేదీల్లో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ -2025

**ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహణ**

**విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్..**

**క్రికెట్ పోటీల్లో పాల్గొననున్న ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు**

**టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించేందుకు అవకాశం**

**ఉత్సాహంతో క్రీడాస్ఫూర్తిని, సమిష్టితత్వాన్ని, రాష్ట్ర ఉనికిని చాటనున్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్**

విజయవాడ,సాక్ష్యం ఫిబ్రవరి 7:
ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ –2025 పోటీలు జరగనున్నాయి. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయం నేతృత్వంలో తొలిసారి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా నిర్వహించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ లో దక్షిణాది నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు పాల్గొని తలపడనున్నాయి. తొలిసారిగా ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహిస్తోండటం గర్వించదగ్గ విషయం. ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ కు అర్హత పొందేందుకు ఈ టోర్నమెంట్ ఉపయోగపడనుందని ఆడిట్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయిలో వారి రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం 10 ఫిబ్రవరి, 2025న ఉదయం 8 గం.లకు జరుగుతుంది. 13 ఫిబ్రవరి, 2025న మధ్యాహ్నం 1.30 గం.లకు ముగింపు వేడుకతో టోర్నమెంట్ ముగుస్తుంది..క్రీడాభిమానం ఉన్న ప్రతిఒక్కరూ సంబంధిత మ్యాచ్ లు వీక్షించే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులక సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

### చర్చలకు కార్మిక సంఘలాను ఆహ్వానించిన ఆర్టీసీ

హైదరాబాద్,ఫిబ్రవరి7(సాక్ష్యం): ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు



కార్మికశాఖ పేర్కొంది. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్‌సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ–బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. వీటిని ఆర్టీసీయే తీసుకుని నడపడం వల్ల సబ్సిడీ కూడా ఆర్టీసీకి వస్తుంది. ఆర్టీసీ అభివృద్ధికి బడ్జెట్‌లో 3శాతం నిధుల కేటాయించాలి. సంస్థ అప్పులను టేకోవర్ చేయాలి. మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్‌కు బదులు మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి. ఆర్టీసీలో ఖాళీలను భర్తీచేయాలి. పదేళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంలో ఉద్యోగులపై పనిభారం పెరిగింది. సుమారు 16వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా.. వారి పనిని సర్వీసులో ఉన్న ఉద్యోగులే చేయాల్సి వస్తోంది. పొరుగుసేవల కింద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, సూపర్‌వైజర్లను తొలగించి పదోన్నతుల ద్వారా ఆయా పోస్టులు భర్తీ చేయాలి. కార్మికులకు 8 గంటల పనిదినాల అమలు, మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల్లోపు విధులు ముగిసేలా చూడాలి. పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగుల నుంచి రికవరీ చేసిన సుమారు రూ.12 వేల కోట్లను యాజమాన్యం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపించలేదు. వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలని కోరుతున్నారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా

### ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అధికారులు కూల్చివేత

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

### పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి

### నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలి

### రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 07 (సాక్ష్యం): ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రము





లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో మహిళా సంఘాలు బలపేతం

### సిఆర్‌పి వ్యూహం అమలు చేస్తాం

### రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిఈఓ దివ్య దేవ రాజన్

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 7: గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలకు బలోపేతం





చేసేందుకు సి.అర్.పి వ్యూహం కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రారంభం చేస్తున్నట్లు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సి.ఈ. ఓ దివ్య దేవ రాజన్ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (%×ఋజ%) లో సంఘాల బలోపేతంకు సి.అర్.పి.వ్యూహం కార్యక్రమం ప్రారంభ సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి.అర్.పి.లు, త్రిపుర, గోవా,ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటు పై శిక్షణ నిచ్చారని అన్నారు. మన రాష్ట్రం లో మన ప్రాంతం లో సి.అర్.పి.లు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.అర్.పి.వ్యూహం ప్రారంభం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పాలమూరు మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్య లకు చెందిన సి.అర్.పి.లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.సి.అర్.పి.లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్,గద్వాల,నారాయణ పేట, నాగర్ కర్నూల్,వికారాబాద్, జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు,ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8




రోజులు కేటాయించిన జిల్లాలో గ్రామాలకు వెళ్లి అవగాహన,శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.గ్రామాల్లో మహిళలకు చాలా అంశాలపై అవగాహన తక్కువ,సంఘాల ఏర్పాటు తెలియదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఐ.టి., ,పరిశ్రమల ఏర్పాటు,జి.డి.పి.లో ముందు స్థానం లో ఉన్నప్పటికీ మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం,ఎత్తు,బరువు తక్కువ ఉన్న పిల్లలు ఉన్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాల లో 47 లక్షల మంది మహిళలు రాష్ట్రం లో సభ్యులుగా ఉన్నారని అన్నారు.మహిళా సంఘాల లో మహిళలు సంఘటితంగా గ్రూప్ గా ఉంటే ఏదైనా సాధించ వచ్చని అన్నారు. సమాజంలో సామాజిక సమస్యలు పరిష్కారం చేయవచ్చని అన్నారు. మహిళల పై హింస వంటి సమస్యలు బాధిత మహిళలకు తోడుగా మహిళలు ఐక్యం గా ఉంటే నే ఎదుర్కోవచ్చని తెలిపారు. సామాజిక సమస్యలు గురించి చర్చించి ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రైవేట్ మైక్రో ఆర్థిక సంస్థల రుణం చక్ర వడ్డీ ఉచ్చులో పడకుండా మహిళలను ఆదుకోవాలని స్త్రీ నిధి,పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ద్వారా రుణం అందించాలని అన్నారు. గ్రామాల్లో ఇంకా 20 శాతం మహిళలు సంఘాల బయట అన్నారు. నిరు పేదలు,ఒంటరి, దివ్యాంగ మహిళలు, ఎస్.సి. ,ఎస్.టి., మహిళలను అందరినీ గ్రూప్ లో చేర్పించాలని అన్నారు. ఇన్స్యూరెన్స్ భీమా,ప్రమాద భీమా ల గురించి,పొదుపు గురించి పంచ సూత్రాలు పై అవగాహన కలిగించాలని అన్నారు. సంఘాల రికార్డ్స్ అన్ని ఖచ్చితంగా ఉండాలని, అద్దంలా ఉండాలని సూచించారు. రికార్డ్స్ సక్రమంగా ఉంటేనే లోన్ భీమా,ప్రమాద భీమా అందుతుందని అన్నారు. 8 రోజులు ప్రణాళిక ననుసరించి మహిళా స్వయం సహాయక సంఘాలకు శిక్షణా నందించి బలోపేతం చేయాలని అన్నారు. గ్రామాల్లో తిరిగి వారు పరిశీలించిన అంశాలు,జిల్లా కలెక్టర్ లకు రిపోర్ట్ అంద చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సంఘాల బలోపేతం సి.అర్. పి వ్యూహం కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రారంభం చేయడం సంతోషం గా ఉందని అన్నారు. తాను రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థ లో సి.ఈ. ఈ ఓ గా,డి.అర్.డి. ఏ పి.డి గా పనిచేశానని, పేదరిక నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.సంఘాలలో చేరిన మహిళలు వారి కుటుంబాన్ని బాగు చేసుకొని పిల్లలను చదివించడం ,గ్రామం లో సామాజిక సమస్యలు పరిష్కరించడం మహిళలు సంఘాలలో చేరేందుకు ప్రోత్సహిస్తాయని అన్నారు.స్వయం సహాయక సంఘాలు,గ్రామైక్య సమాఖ్య,మండల సమాఖ్య,జిల్లా సమాఖ్య,రాష్ట్ర సమాఖ్య లు బాగా పని చేసి దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలవాలని అన్నారు.సి.అర్.పి.లు మహిళా సంఘాలు మొదలైన చోట మొదలు పెట్టీ తిరిగి సి.అర్.పి.వ్యూహం ద్వారా మరింత గా ముందుకు వెళ్లాలని అన్నారు. పలువురు సి.అర్.పి.లు,బుక్ కీపర్ లు స సంఘాల ఏర్పాటు,నిర్మాణం,పొదుపు,మహిళా శక్తి,బుక్ కీపింగ్ నిర్వహణ తదితర అంశాలను సమావేశం లో వివరించి అవగాహన కలిగించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డైరెక్టర్ నవీన్,మహబూబ్ నగర్ డి.అర్.డి. ఓ నర్సింహులు,గద్వాల డి.అర్.డి. ఓ నర్సింగ రావు,వికారాబాద్ డి.అర్.డి. ఓ శ్రీనివాస్,నారాయణ పేట డి.అర్.డి. ఓ మొగిలప్ప, డి.అర్.డి.ఆర్ లు,అదనపు పి.డి.లు, ఏ.పి.ఎం.లు పాల్గొన్నారు

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

### ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల



సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## వరుసగా రెండురోజులు స్కూళ్లకు సెలవులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం):
వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి. 4 ఆదివారాలతో పాటు శివరాత్రి పండుగ కూడా ఈ నెలలోనే వచ్చింది. వీటికి తోడు అదనంగా మరో రోజు కూడా సెలవు దొరకనుంది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకుగానూ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఫిబ్రవరి 27న గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దృష్ట్యా పాఠశాలలకు సెలవు ఇవ్వనున్నారని తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, స్కూల్ టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా, గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు ప్రభుత్వాలు సెలవు ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఈ నెల 27న కూడా సెలవు మంజూరు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 26న శివరాత్రి పండుగ రావడంతో ఆ రోజు పబ్లిక్ హాలీడే ఇస్తారు. దీంతో ఈ నెలలో ఆదివారాలతో పాటు మరో రెండు రోజుల సెలవులు కలిపి మొత్తం ఆరో రోజుల పాటు విద్యార్థులకు సెలవులు వచ్చినట్లు అవుతుంది. తెలంగాణతో పాటు ఏపీలో శివరాత్రి పర్వదినం తర్వాత రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మెదక్–నిజామాబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు ఎన్నిక జరగనుంది. అలాగే విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం స్థానాల్లోనూ ఎలక్షన్స్ నిర్వహిస్తారు.

## క్షయ నిర్మూలనే లక్ష్యం

### – డాక్టర్ దుర్గాభవాని

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 07)

2025 సంవత్సరం పూర్తయ్యే నాటికి దేశంలో క్షయ నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని దీనిలో భాగంగానే నిక్షేయ్ శి వేర్ ప్రణాళికను చేపట్టడం జరిగిందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గ భవాని తెలిపారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోని ఎల్చి రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆమె ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ





క్షయ (టీబీ) మహమ్మారికి చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నా రు . క్షయ అంటువ్యాధి కావడంతో ఒకరి నుంచి మరొకరికి సోకకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా 100రోజుల ప్రణాళిక తయారు చేసిందని, ఎక్స్ రే ద్వారా చెస్ట్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. టీబీ మహమ్మారి ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,చాలామంది పరీక్షలు చేసుకునేందుకు ముందుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు, వారితో సఖ్యతగా ఉన్నవారికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి ముదిరితే మరణాలు సంభవించే అవకాశాలున్నాయన్నారు. మందులు సకాలంలో వాడితే ఆరునెలల్లోపు వ్యాధి నయమవుతుందన్నారు . ఇందులో రెండు రకాల వ్యాధి ఉండగా, ఊపిరితిత్తుల కు వచ్చిన వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుందని,ఇతర శరీర భాగాలకు వచ్చిన టీబీ విస్తరించకుండా ఉ ంటుందన్నారు. వెంట్రుకలు, గోళ్లు మినహా అన్ని భాగాలకు టీబీ వ్యాపిస్తోందని ప్రజలకు హామీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ రే టెక్నీషియన్ లహరి, టీపీ అలర్ట్ ఇండియా ఎన్జీవో వెంకటేశ్వర్లు, టీవీఎస్టిఎస్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, ఎమ్మెల్యే హెచ్ పి సుష్మ, రామరాజు, ఏఎన్ఎంలు ఈశ్వరి, నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు, తదితరులు, పాల్గొన్నారు

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి: ఆవునూరు మధు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 07)

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు డిమాండ్ చేశారు.శుక్రవారం చర్ల మండలంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం అంటూ తెలంగాణ ప్రజానీకానికి చాటి చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు చేసిన వాగ్దానాలు సంవత్సరంకు పైగా




అవుతున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు తయారైందన్నారు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు రూ.15000 ఇస్తానని అమలు చేయలేదని,పంట రుణాలను సగం మందికి ఇచ్చి, కౌలు రైతులకు రైతు హక్కులను గుర్తించి అమలు చేస్తానని చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు.ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తానని ఏ ఒక్క చోట కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవాడికి వైద్యం అందించడంలో వైఫల్యం చెందిందన్నారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ప్రకటించింది అమలు చేయలేదని, యువ వికాసం పేరిట విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు భరోసా పథకాన్ని ప్రారంభించడంలో వైఫల్యత చెందిందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అంతట అమలు చేస్తానని చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కిందని ,అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు . ఆరు గారంటీ పథకాల అమలుకై ఈనెల 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## పి సి పి ఎన్ డి టి ఆక్ట్ పట్ల అవగాహన కల్పించాలి

### డిఎం హెచ్ ఓ డాక్టర్ భాస్కర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07)

పి సి పి ఎన్ డి టి ఆక్ట్ పట్ల అవగాహన కల్పించాలని డిఎంహెచ్ ఓ డాక్టర్ ఎల్ భాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో పి సి పి ఎన్ డి టి జిల్లా అడ్వైసరి కమిటీ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్కాన్ సెంటరులో ప్రతి నెల 10 ఫార్మ్‌బిఎఫ్ ఆడిట్ నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో హెల్త్ ఎడ్యు కేటర్ల ద్వారా ఆడిట్ నిర్వహించాలని కోరారు. జిల్లా స్థాయిలోఒక వర్క్ షాప్ నిర్వహించాలని , వాల్ పెయింట్లు చేయించాలనిపేర్కొన్నారు. ఆశాలు అందరికి పి సి పి ఎన్ డి టి ఆక్ట్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశములో సెక్స్ రేషియో, అబార్షన్ రేటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైజ్ మొహిఉద్దిన్, అస్గర్ హుస్సేన్, డాక్టర్ అనుష లక్ష్మి, డాక్టర్. కోర శ్రీ యాదవ్, తదితరులు ,పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించిన కలెక్టర్

### పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 07 :

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని భీంగల్, వేల్పూర్, పెర్కిట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఎంపిక చేసిన పోలింగ్ స్టేషన్లలో లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనము నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థినీ విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరలతో పాటు పాఠశాలలకు కేటాయించిన బియ్యం నిల్వలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. భీంగల్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన దుప్పట్లు, కాస్మొటిక్ కిట్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూడా వీటి పంపిణీ జరిగిందా అని ఆరా తీశారు. పలు తరగతి గదులకు వెళ్లి బోధనా తీరును పరిశీలించిన కలెక్టర్, బాలబాలికలకు పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.





## నవోదయ సీట్ల భర్తీకి నోటిఫికేషన్...

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 7 :

జవహర్ నవోదయ విద్యాలయం వచ్చే విద్యా సంవత్సరానికి 9 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని





ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయం లో 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి రేపు ( 8-2-2025) జరుగనున్న ఎంట్రెన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు, తొమ్మిదవ తరగతి కోర్సుకు ఉదయం గం.11-15 నుండి గం.1-45 ని. వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంట్రెన్స్ నిర్వహణకు 14 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 13 కేంద్రాలు కామారెడ్డి లో, ఒక కేంద్రం నిజాం సాగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందుకు 9వ తరగతి పరీక్షకు 1739 మంది, ఇంటర్మీడియట్ కు 2103 మంది విద్యార్థులకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద 144 ( 163 %దీచీ%) సెక్షన్ విధించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అవసరమైన మందులతో నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ని ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత కళ్లద్దాల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 07)

సింగరేణి వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా పరిసర గ్రామాలైన రామానుజవరం, విజయనగరం, తిర్లపురం మరియు బెస్తగూడెం గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు, చికిత్సలు పూర్తి అయిన వారికి శుక్రవారం రామానుజవరం గ్రామ పంచాయితీ ప్రాంగణంలో కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ఏటా లక్షల రూపాయిలు వెచ్చిస్తూ పట్టణ ,పరిసర గ్రామాల మౌలిక సదుపాయాల కల్పిస్తూ ఉచిత వైద్య శిభిరాలు నిర్వహిస్తు ఉ ందన్నారు. ఆ క్రమంలో రామానుజవరం, విజయనగరం, తిర్లపురం మరియు బెస్తగూడెం గ్రామాల్లో ప్రజలు కంటి సమస్యలతో బాధ పడుతున్నారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు కళ్ళుండి చూడలేని వారి పరిస్థితి ఎంత దయానికంగా ఉ





ంటుందో అర్థం చేసుకోగలమని వారికి దృష్టి తెప్పించాలని సదుద్దేశముతో ప్రభుత్వ వైద్య విభాగం సౌజన్యంతో 130 మంది వృద్ధులను, మహిళను ఉచిత భోజన రవాణా వసతులు కల్పిస్తూ హైదరాబాద్ పుష్పగిరి ఆసుపత్రిలో కంటి పరీక్షలు, చికిత్సలు అందించడం జరిగిందన్నారు. కంటి చికిత్సలు విజయవంతం అవ్వడంతో సింగరేణి నిధులు రూ.1,50,000 అంచనా వ్యయం వారికి నాణ్యమైన కళ్ళద్దాలను అందించడం జరిగిందన్నారు. డాక్టర్ సలహా ప్రకారం కంటి సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా బిపి, షుగర్ పెంచుకోకుండా ప్రతి రోజు పౌష్టిక ఆహారం తీసుకుంటూ కళ్లని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం శ్యామ్ సుందర్, శ్రీనివాస చారి , ఎస్ రమేష్ , సింగరేణి వైద్యులు డా. శేషగిరి రావు,ప్రభుత్వ కంటి వైద్య అధికారి సంజీవ రావు , అవినాష్ , సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య , రామానుజవరం మాజీ సర్పంచ్ సతీశ్ కామరాజు, సింగరేణి ఆసుపత్రి మ్యాట్రిన్ సారహ్, రామానుజవరం పంచాయితీ కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నేతలు

### కుల వివక్షపై నిరసన

నిజాంసాగర్, సాక్ష్యం, ఫిబ్రవరి 7 :

నిజాంసాగర్ మండలం అస్సన్ పల్లి గ్రామంలో దళిత మహిళపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం పలువురు సామాజిక, రాజకీయ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాల దళిత నాయకుడు బంగారు సాయిలు ఆధ్వర్యంలో శేఖ్ హుస్సేన్ (%వీూజీ%) మరియు ఇతర నాయకుల బృందం బాధితురాలి వద్దకు వెళ్లి ఆమెకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### దాడి ఘటనపై ఆందోళన

హసన్‌పల్లి గ్రామానికి చెందిన బ్యాగరి సావిత్రి అనే మహిళపై కుల వివక్షతో దాడి జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపింది. గ్రామంలోని కొంత మంది %దీ.జ%. వర్గానికి చెందిన మహిళలు, ఆమె మంచి నీటివద్ద నీళ్లు తీసుకునేందుకు వెళ్లిన సమయంలో, "నీవు మాల దానివి" అంటూ కుల వివక్షతో అవమానించారని ఆమె ఆవేదనతో తెలిపింది.

#### ఆధునిక సమాజంలో కుల వివక్ష %-% హేయమైన చర్య

ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సామాజిక కార్యకర్తలు షేక్ హుస్సేన్, బంగారు సాయిలు కుల వివక్ష ఇంకా సమాజంలో కొనసాగుతుండటాన్ని తీవ్రంగా ఖండించారు. "సమాజం ఎంత పురోగమించినా, అణగారిన వర్గాలపై వివక్ష కొనసాగుతుండడం దారుణం. ఇటువంటి దురాచారాలను సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ సమానులే" అని అన్నారు. కుల వివక్ష దాడులను ఎదుర్కొనడానికి ప్రజలందరూ కలిసికట్టుగా గళం విప్పాలని, బాధ్యులపై కఠిన చర్యలు



తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు, సామాజిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో అన్వర్ అలీ, రవి, రాజేందర్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతు తెలిపారు.

## గిరిజన సొసైటీ క్వారీలకు పాతర - పట్టా భూముల పేరుతో గిరిజనేతరులకు జాతర

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 7 (సాక్ష్యం):

ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏటూరునాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వాజేడు,నూగురు వెంకటాపురం,మండలంలోని వివిధ గ్రామాల ఇసుక సొసైటీ సభ్యులు సమావేశం ఏర్పటు చేసుకొని మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఇసుక సొసైటీలకు అన్యాయం చేస్తూ గిరిజనేతర పట్టభూముల క్వారీలకు ఎటువంటి అబ్యాంతరం లేకుండా పర్మిషన్ ఇవ్వటం రాజ్యాంగ విరుద్ధమని దీన్ని రాజ్యాంగాన్ని కుని చేయటమేనని అన్నారు . ప్రభుత్వం జిల్లా కలెక్టర్ కావాలనే గిరిజన ఇసుక సొసైటీ %ఋూజ% నిర్వహించకుండ ఉంటున్నారని ఇది గిరిజన అభివృద్ధికి అడ్డుకుంటున్నారని వాపోయారు ఇకనైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ మేల్కొని వెంటనే %ఋూజ% నిర్వహించాలని 15 సంవత్సరాల ఇసుక పాలసినే ఇంకా అమలు చేయడం దారుణమని అన్నారు. ఒక క్యూబిక్ మీటర్ ఇసుకకు గతంలో ఇచ్చిన %ూటఎశీబతీంవ% 450రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో పారేస్టు పర్మిషన్ అనేది లేదు పారేస్టు పర్మిషన్ అవసరం లేదు పట్టా భూములకు ఇసుక మెటలు పర్మిషన్ గిరిజన ప్రాంతాల్లో ఇవ్వద్దు %ూజ, దీజ, ూజ, భీజ%, కులలవారికి షెడ్యూల్ ఏరియాలో భూములకు గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని %+ూ% లు చట్టాలు ఆర్టికల్ లేవు తహసీల్దార్ లు లంచాలు తీసుకొని గిరిజనేతరలుకు



భూముల పట్టాలు అక్రమంగా ఇవ్వటం నేరం అని తెల్సిన పట్టాలు ఇవ్వడం జరుగుతుంది పట్టభూములకు ఇసుక తవ్వకాలకు పర్మిషన్ ఇస్తే మరల వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని %+ూ చీూ%.3 చెప్తున్నప్పటికి కూడా గిరిజనేతర అగ్రికల్చర్ అధికారులు వాజేడు,వెంకటాపురం, మంగపేట, ఏటూరునాగారం మండలాల్లో యథేచ్ఛగా పర్మిషన్ ఇవ్వటం చాలా దారునమని దీనిమీద ఉన్నత స్థాయి జిల్లా కలెక్టర్ కూడా నిమ్మకు నీరెత్తనట్లే ఉ ఒడటం గిరిజన కలెక్టర్ అయి ఉండి గిరిజన చట్టాలకు తూట్లు పోడవటం చాలా బాధాకరమని అన్నారు. ఇసుక క్వారీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మంగపేట మండలంలోని నర్సాపూర్ (బోర్ నర్సాపూర్)వాడగూడెం పట్టా భూముల ఇసుక మెటల పేరుతో గిరిజనేతరులు ప్రభుత్వ పర్మిషన్ లేకుండా ఇష్టం వచ్చినట్లు గిరిజన ఏజెన్సీ సంపద తరలిపోతున్నదని రామనక్క పేట సొసైటీ కి. ఇ సి పర్మిషన్ లేకున్నా గోదావరి నుండి ఇసుక తొలకలు జరుపుతున్నారని వీటిని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి నిలుపుదల చేయాలని ములుగు జిల్లా ఇసుక సొసైటీల అధ్యక్షుడు ఈసం.రాజు డిమాండ్ చేశారు

ఈసమావేశంలో దబ్బకట్ల.సుమన్, టింగా, బుచ్చయ్య, వట్టం,సుభద్ర, గవిడి,నాగబాబు, నర్సింగరావు భరత్ మొదలగు వారు పాల్గొన్నారు

## నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

## వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

**హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు**

విశాఖపట్నం,ఫిబ్రవరి7(సాక్ష్యం): వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్టనర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ఎ÷-లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

## జగన్‌కు పిచ్చి మరింత ముదిరింది

**తీరుమారకుంటే ఉన్న 11 సీట్లు కూడా రావు**
**ప్రజలు తరిమికొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు**
**మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఘాటు హెచ్చరిక**

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం): పిచ్చి జగన్మోహన్ రెడ్డి సైకో జగన్మోహన్‌గా మారటమే జగన్ 2.0 అని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్రంగా మండిపడ్డారు. శవం లెగిస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్.. విజయమ్మ, షర్మిలా ఆయుష్షు గట్టిది కాబట్టే అతడికి దూరంగా ఉంటున్నారు.. జగన్ తీరు మారకుంటే.. గతసారి 11 సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఈసారి చొక్కా పట్టుకుని రాష్ట్రం బయటకు గెంటుతారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించటం ఒక్కటే ఇక మిగిలి ఉంది.. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని జగన్ ను హెచ్చరిస్తున్నాను అని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఇక, ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని మంత్రి సంధ్యారాణి చెప్పుకొచ్చారు. లండన్ లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదు.. అతడి మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితిని చూసి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి నేను సిఫార్సు చేస్తాను అని ఆమె సెటైర్లు వేసింది. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్ కు చూపించుకోవాలి అని సలహా ఇచ్చారు. . అబద్దాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి.. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని ప్రజలు ఎన్నుకుంటే.. స్పీకర్ చెప్పాలి అలంటున్న జగన్ కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోంది.. ఐదేళు ్ళ బూతులు మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారు.. జగన్ కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. పెద్దవాళ్లంటే వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ఏమాత్రం గౌరవం లేదని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. తల్లికి,చెల్లికే గౌరవం ఇవ్వలేని వ్యక్తి అని మండిపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'జగన్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థమవుతోందా? ఆయనకు మతి భ్రమించినట్లుగా ఉంది. రూ.20 వేల కోట్లు అప్పు చేసిన పెద్ద మనిషి ఆ డబ్బులతో ఏం చేశారో చెప్పాలని నిలదీసారు. ఏప్రిల్, మేలో రూ.20 వేల కోట్లు అప్పు చేశారు.. వెంటనే ఎన్నికలు వచ్చాయి. ఆ డబ్బుతో ఏం చేశారో చెప్పాలి. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ కంచె వేసుకునేందుకు ఖర్చు పెట్టారా? వైకాపా నేతలు.. నిధులన్నీ దారి మళ్లించి వాడేసుకున్న తిమింగలాలు. ఆఖరికి సర్పంచుల నిధులు కూడా దారి మళ్లించిన ఘనత జగన్‌దని సంధ్యారాణి మండిపడ్డారు.

## నేనెప్పుడూ ప్రలోభాలకు లొంగలేదు

జగన్ వ్యాఖ్యలపై విజయసాయి స్పందన

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం): తాను వ్యక్తిత్వం ఉన్న వ్యక్తినని, ఎప్పుడూ ఎలాంటి ప్రలోభాలకు లొంలేదని, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'నేను వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని. అందుకే ఎవరికీ, ఎలాంటి ప్రలోభాలకీ లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు లోనూ లేదు. అందుకే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని, రాజకీయాలను వదులుకున్నా' అని పేర్కొన్నారు. 'మా రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురు. రాజకీయాల్లో ఉన్నపుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలి. మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైకాపా ఈ రోజు ఉందీ అంటే వారి వల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది' అని జగన్ గురువారం అన్నారు.

## టిటిడి బోర్డు రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(సాక్ష్యం): తితిదే బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టుకొట్టివేసింది. తితిదే బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.

# డేటా అనుసంధాన ప్రక్రియ సత్వరం పూర్తి చేయాలి

**ప్రతి శాఖలోను ఒక చీఫ్ డేటా టెక్నికల్ అధికారిని నియమించుకోవాలి**
**అధికారులకు ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశాలు**

అమరావతి,ఫిబ్రవరి 7(సాక్ష్యం): రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించిన ధృవీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందుపరచవచ్చని, ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ గురించి అన్నీ శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ శుక్రవారం సచివాలయంలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటికీ కూడా ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది ఇప్పటికి కూడా ఒకచోట అనుసంధానం కాలేదని, దానివల్ల పౌరులకు ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి సాంకేతిక అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేపని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆర్టీజీఎస్ ఒక పెద్ద డేటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఉన్న డేటాను ఈ డేటా లేక్‌తో అనుసంధానం చేస్తామని, తద్వారా పౌరులకు డిజిటల్ సేవలు మరింత మెరుగ్గా అందించే సదుపాయం కల్పిస్తామన్నారు. స్మార్ట్ ఫోన్ లోనే అన్ని సర్టిఫికెట్లుపౌరులెవ్వరు
కూడా తమకు ప్రభుత్వం నుంచి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం ఏ కార్యాలయానికి, ఏ అధికారి వద్దకు వెళ్లకుండా కేవలం తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ ద్వారనే ఇట్టే సులభంగా పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించిందన్నారు. దీనికోసం మెటా సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు కావాల్సిన అన్ని సేవలు, అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పిస్తుందన్నారు. ఒక పౌరుడు తనకు సంబంధించిన విద్యార్హత, కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధృవీకరణ పత్రాలన్నీ కూడా వాట్సాప్ ద్వారానే డౌన్ లోడు చేసుకోవచ్చని ఎవరి వద్దకు తిరగాల్సిన పని ఉండబోదన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించి సర్టిఫికెట్లను భౌతికంగా తమతో తీసుకెళ్లాల్సిన అసవరం ఉండబోతదని, తమ చేతిలోని మొబైల్ ఫోన్లోనే ఆ సర్టిఫికెట్లను డౌన్ లోడు చేసుకుని పొందుపరచవచ్చన్నారు. ఆ దిశగా వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం అమలు చేయనున్నదన్నారు. వాట్సాప్ ద్వారానే పౌరులు చెల్లింపులు కూడా నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తున్నామన్నారు. వాట్సాప్ ద్వారానే పౌరులు ప్రభుత్వానికి అర్జీలు, ఫిర్యాదులు చేయొచ్చన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ సేవలను తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందిస్తున్నామని, అయితే సరిహద్దు రాష్ట్రాల్లోని జిల్లాల్లో ఉన్న ప్రజల సౌకర్యర్థం ప్రాంతీయ భాషలైన తమిళం, ఒరియా, కన్నడ భాషల్లో కూడా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. చదువు రాని పౌరులు తాము నేరుగా వాయిస్ ద్వారానే ప్రభుత్వానికి ఫిర్యాదు, అర్జీలు సమర్పించే అవకాశం కూడా కల్పించడానికి ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తోందన్నారు. అయితే ఇవన్నీ పౌరులకు మరింత మెరుగ్గా అందించాలంటే శాఖల మధ్య డేటా అనుసంధానం వేగవంతంగా జరగాల్సిన అవసరముందని చెప్పారు. సీడీటీఓను నియమించుకోండిప్రతి శాఖలోనూ ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించుకోవాలని భాస్కర్ కాటంనేని అధికారులకు సూచించారు. తమ శాఖలో అలాంటి వ్యక్తిని రెండు రోజుల్లోపు గుర్తించి వారికి ఈ బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అదే విధంగా ఆర్టీజీఎస్ డేటా లేక్ తో ఆయా శాఖలు తమ వద్ద ఉన్న డేటాను షేర్ చేసుకునే పక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణదాధికారి కె. దినేష్ కుమార్, డిప్యూటీ సీఈఓ మాధురి, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సౌరవ్ గౌర్, ఐజీ టెక్నికల్ సర్వీస్ శ్రీకాంత్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరపాండ్యన్, జీఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం):
రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి



స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారధి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# బడ్జెట్ ప్రతిపాదనలను తిరస్కరిద్దాం

ప్రజలకు వామపక్ష పార్టీల ఉమ్మడి పిలుపు
14 నుంచి నిరసన కార్యక్రమాల ఆందోళనలు

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు దేశవ్యాపితంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చాయి. ఆలిండియా వామపక్ష పార్టీల పిలుపు మేరకు రాష్ట్రంలో కూడా ఈనెల 14 నుండి 20 వరకు నిరసనలు తెలియజేయాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. జిల్లా కేంద్రాలలో వీలునుబట్టి ధర్నాలు, నిరసనలు ప్రదర్శనలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు జరిపి నిరసన తెలపాలని కోరుతున్నాయి.ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయం. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గత ఏడాదికంటే బాగా తగ్గిపోయింది. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదు. ధరల పెరుగుదల, జిఎస్టీ పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బ్జడెట్ విస్మరించింది. ఈ ప్రజా వ్యతిరేక బ్జడెట్‌ను వ్యతిరేకిస్తూ ఈ క్రింది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలి. వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయ విధాన ముసాయిదాను ఉపసంహరించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు రంగానికి బదలాయించడాన్ని ఆపాలి. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డిఐలను ఉపసంహరించాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను 50 శాతం పెంచాలి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలి. వృద్ధాప్యపు పెన్షన్లు, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాల కోసం కేంద్ర కేటాయింపులు పెంచాలి. ఆరోగ్య రంగ కేటాయింపులను జిడిపిలో 3శాతానికి పెంచాలి.
విద్యా రంగానికి జిడిపిలో ఆరు శాతానికి కేటాయింపులు పెంచాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెంచాలి. ఎస్సి, ఎస్టీ రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులను గణనీయంగా పెంచాలి. వీటిల్లో ఐసిడిఎస్‌కు కూడా కేటాయింపులు పెరగాలి. అలాగే స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్రం వాటాను పెంచాలి. రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలి. అలాగే కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలి. రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్‌చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# సైకో మారడమే జగన్ 2.0 : మంత్రి సంధ్యారాణి

**జగన్ గుర్తించి తెలుసు కనుకనే వైఎస్ షర్మిల్, విజయలక్ష్మి దూరంగా ఉన్నారు**

అమరావతి,ఫిబ్రవరి7(సాక్ష్యం): సైకో జగన్‌గా మారడమే జగన్ 2.0 అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి విమర్శించారు. శవం లేస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని ఆరోపించారు. వైఎస్ విజయలక్ష్మి, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారని చెప్పారు. జగన్ తీరు మారకుంటే.. ప్రజలే జగన్‌ను ఏపీ నుంచి బయటకు గెంటుతారని అన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టిడించే పరిస్థితిని.. జగన్‌రెడ్డి తెచ్చుకోవద్దని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోందని అన్నారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తాను సిఫార్సు చేస్తానని చెప్పారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్‌కు చూపించుకోవాలని హితవు పలికారు. అబద్ధాల్లో ఆస్కార్ పొందే సైకో జగన్మోహన్ రెడ్డి అని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని జగన్‌ను ప్రజలు ఎన్నుకుంటే... అసెంబ్లీకి ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. జగన్‌కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందన్నారు. ఐదేళ్లు అసభ్యంగా మాట్లాడిన జగన్ నోట నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. జగన్‌కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు, ఇంగ్లీషులో అర్థం తెలీదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దం కిలో 56 మందికి రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. జగన్ ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

## విజయవాడ డివిజన్‌లో ట్రాక్ ఆధునీకరణ పనులు

1,287.76 కిలోమీటర్ల మేర ట్రాక్ మరమ్మత్తులు

విజయవాడ,ఫిబ్రవరి7(సాక్ష్యం):
ట్రాక్ మౌలిక సదుపాయాలను ఆధునికీకరించడంలో విజయవాడ రైల్వే డివిజన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 1,287.76 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా అప్‌గ్రేడ్ చేసే పనులను ముమ్మరం చేసింది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా డివిజన్ పరిధిలోని 58 శాతం ట్రాక్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నిడదవోలు-భీమవరం, నరసాపూర్-గుడివాడ-మచిలీపట్నం, కాకినాడ పోర్టు - సామర్లకోట మార్గంలో 473.4 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు సీనియర్ డివిజనల్ ఇంజినీరు వరుణ్‌బాబు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 129 కిలోమీటర్ల మేర స్లీపర్ రెన్యువల్, 164 కి.మీ. మేర రైల్ రెన్యువల్ సాధించినట్లు వరుణ్‌బాబు తెలిపారు. పీక్యూఆర్ఎస్, టీఆర్‌టీ మెషీన్లను ఉపయోగించి త్వరితగతిన ఆధునికీకరణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కీలకంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా విజయవాడ డీఆర్ఎం నరేంద్ర పాటిల్ అభినందించారు.

## జగన్ ఇంటిముందు ప్రమాదంపై దర్యాప్తు: ఎస్పీ

గుంటూరు,ఫిబ్రవరి7(సాక్ష్యం): గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైకాపా అధినేత జగన్ ఇంటి ముందు జరిగిన అగ్ని ప్రమాదంలో కుట్ర కోణం ఉందేమో విచారణ చేస్తామని ఎస్పీ సతీశ్ కుమార్ చెప్పారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో వివరాలు సేకరిస్తున్నామన్నారు. అనుకోకుండా జరిగిందా? ఏదైనా కుట్ర ఉందా? అనే కోణంలోనూ విచారణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జగన్ నివాసంలోని రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలోని డేటాను పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంగళగిరిలో చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్పీ తెలిపారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఒంగోలు రూరల్ పోలీసుల ముందుకు వర్మ

ఒంగోలు,ఫిబ్రవరి7(సాక్ష్యం): వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మపై గతేడాది ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. రామ్ గోపాల్ వర్మ ఎక్స్ ఖాతాలో వ్యూహం సినిమా పోస్టర్లు పోస్ట్ చేసి చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మద్దిపాడుకు చెందిన టీడీపీ నేత రామలింగం ఫిర్యాదు చేసారు. అప్పట్లో విచారణకు రావాల్సిందిగా రామ్ గోపాల్ వర్మకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు . కానీ కొన్ని నెలలుగా విచారణకు హాజరు కాకుండా దుమ్మా కొట్టాడు రామ్ గోపాల్ వర్మ. ఈ క్రమంలో శుక్రవారం ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయంలో విచారణకు సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ హాజరయ్యాడు. ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా గతంలో ముందస్తు బెయిల్ తెచుకున్నాడు. అయితే పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నేడు పోలీసుల ముంగిట హాజరయ్యాడు. రామ్ గోపాల్ వర్మ విచారణకు వస్తున్న నేపథ్యంలో మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వైసీపీ మర్యాద పూర్వకంగా కలిసారు. రామ్ గోపాల్ వర్మను కలిసిన వారిలో మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఉన్నారు. అలాగే ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయం వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకొని రామ్ గోపాల్ వర్మను కలిసారు. రామ్ గోపాల్ వర్మ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత పోస్ట్ లు పెట్టడంపై ఎవరి ప్రాయమేమైనా ఉందా అని పోలీసులు ఆరా తీయనున్నారు.

## అత్యాచార బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

విశాఖలో సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా

విశాఖపట్టణ,ఫిబ్రవరి7(సాక్ష్యం): జివిఎంసి పరిధిలోని సింహాద్రిపురంలో నివాసం ఉంటున్న జివిఎంసి క్లాప్ డ్రైవర్‌గా పని చేస్తున్న కనకరాజు కుమార్తె పై అత్యాచారం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ



విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ? ఎంవిపి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన అత్యాచార ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. అత్యాచార ఘటనపై హోం మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలని డిమాండ్ చేశారు. అత్యాచార బాధిత బాలికకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. సమాజంలో మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించాలన్నారు. మద్యం, డ్రగ్స్, నీలి చిత్రాలు, సెక్స్ సాహిత్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.



# స్మిత్ కెరీర్‌లో 36వ టెస్ట్ సెంచరీ

ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మరోసారి సెంచరీతో చెలరేగాడు. లేటు వయసులో రికార్డులు బ్రేక్ చూస్తూ.. దిగ్గజాలకు బిగ్ షాక్ ఇస్తున్నాడు. గాలేలో జరుగుతున్న రెండో టెస్టులో స్మిత్ 191 బంతుల్లో సెంచరీ చేశాడు. స్మిత్ కెరీర్‌లో ఇది 36వ టెస్ట్ సెంచరీ. గాలెలో జరిగిన తొలి టెస్టులో స్మిత్ కూడా సెంచరీ సాధించాడు. అతను ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేశాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ అనేక కీలక మైలురాళ్లను సాధించాడు. టెస్టుల్లో సెంచరీలు సాధించిన వారిలో రాహుల్ ద్రవిడ్, జో రూట్‌లను సమం చేశాడు. ఈ ఇద్దరు దిగ్గజాలు టెస్టుల్లో 36 సెంచరీలు సాధించారు. ఇది మాత్రమే కాదు, స్మిత్ ఇప్పుడు అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన రోహిత్‌ను సమం చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతను 48 సెంచరీలు చేశాడు. ఇండియా-ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు స్టీవ్ స్మిత్ సెంచరీ కోసం ఆరాటపడ్డాడు. ఈ ఆటగాడు 12 టెస్టుల్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. స్మిత్ సెంచరీ 32 వద్దే నిలిచిపోయింది. కానీ, భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను ఫామ్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడు గత ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు 50 రోజుల్లో 32 నుంచి 36 టెస్ట్ సెంచరీలను చేరుకున్నాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ రికీ పాంటింగ్, అలన్ బోర్డర్ వంటి దిగ్గజాలను అధిగమించాడు. ఆసియా గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా అతను నిలిచాడు. ఈ ఆటగాడు ఆసియాలో ఆడిన 43 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు చేశాడు. ఆసియాలో బోర్డర్ 6 సెంచరీలు, పాంటింగ్ 5 సెంచరీలు సాధించారు. ఆసియాలో అత్యధిక పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా స్టీవ్ స్మిత్ నిలిచాడు. అతను 1889 పరుగులు చేసిన రికీ పాంటింగ్‌ను అధిగమించాడు. ఆస్ట్రేలియాలో తన టెస్ట్ కెరీర్‌లో స్టీవ్ స్మిత్ అత్యధికంగా 18 సెంచరీలు చేశాడు. ఇది కాకుండా, అతను ఇంగ్లాండ్‌లో 8 టెస్ట్ సెంచరీలు చేశాడు. ఈ లెజెండ్ శ్రీలంకలో 4 సెంచరీలు చేశాడు. భారత గడ్డపై స్మిత్ 3 సెంచరీలు చేశాడు. అతను న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లలో ఒక్కొక్క సెంచరీ సాధించాడు.

# అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించు

## యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి
## రోహిత్ శర్మపై పెరుగుతున్న విమర్శలు



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కోసం పరిస్థితులు మరింత క్లిష్టంగా మారుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ సమీపిస్తుండడంతో, భారత్ - ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడు వన్డేలు ఒక విధంగా ఆ టోర్నమెంట్‌కు ప్రాక్టీస్ మ్యాచులుగా భావించబడుతున్నాయి. అయితే, ఈ సిరీస్‌లో తొలి వన్డేలో రోహిత్ శర్మ పూర్తిగా నిరాశపరిచాడు. నాగ్‌పూర్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 7 బంతుల్లో 2 పరుగులు చేసి నిర్లక్ష్యంగా అవుట్ అయ్యాడు. ఇప్పటికే కొంత కాలంగా తన ఫామ్‌ను కోల్పోయిన రోహిత్, మరోసారి తక్కువ స్కోర్‌కే పెవిలియన్‌కు చేరడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు అతని ఆటతీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది నెటిజన్లు రోహిత్ ఇక తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించాలని, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని సూచించారు. కెప్టెన్‌గా రోహిత్ శర్మ టెస్టుల్లో నే కాదు వన్డే ఫార్మాట్‌లో అతని బ్యాటింగ్ ఫామ్ కొంతకాలంగా దారుణంగా ఉంది. గత కొన్ని నెలలుగా అతని బ్యాటింగ్‌లో స్థిరత్వం లేకపోవడం వల్ల, అభిమానుల్లో అతనిపై నమ్మకం తగ్గినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా, ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను నిరాశపరిచిన తీరు, వచ్చే ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు పరంగా ఆందోళన కలిగించే అంశంగా మారింది. మ్యాచ్ వివరాలకు వస్తే, భారత్ 249 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (15 పరుగులు, 22 బంతుల్లో) మరియు రోహిత్ శర్మ కలిసి కేవలం 19 పరుగుల భాగస్వామ్యాన్ని మాత్రమే అందించారు. 4.3 ఓవర్లో జోఫ్రా ఆర్చర్ జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపగా, ఆపై 5.2 ఓవర్లో సాఖిబ్ మహ్మూద్ రోహిత్‌ను అవుట్ చేశాడు. అయితే, రోహిత్ త్వరగా అవుట్ అయినప్పటికీ, శుభ్‌మన్ గిల్ (52) మరియు శ్రేయస్ అయ్యర్ (59) అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శనతో టీమిండియాకు విజయాన్ని అందించారు. చివరకు, అక్షర్ పటేల్ (52) కూడా మెరుగైన ఇన్నింగ్స్ ఆడి, భారత జట్టును విజయతీరాలకు చేర్చాడు.

ఈ మ్యాచ్ తర్వాత, రోహిత్ శర్మపై విమర్శలు మళ్లీ పెరిగాయి. అతని ఫామ్ కోల్పోవడం వల్ల జట్టుపై ఎంతవరకు ప్రభావం పడుతుందో అనేది అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. మరి రానున్న మ్యాచుల్లో అయిన రోహిత్ తన బ్యాటింగ్‌తో విమర్శకులకు సమాధానం ఇస్తాడా లేక ఆ వ్యాఖ్యలకు బలం చేకురుస్తూ మరింత ఫేలవంగా ఆడతాడ అనేది అనేది చూడాలి.

# గంభీర్‌తో రోహిత్ మంతనాలు..

ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్ లో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్థ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో



గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్థం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే అవకాశముంది. ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.

# కేఎల్ రాహుల్‌పై సునీల్ గవాస్కర్ విమర్శలు

## జట్టు కోసం ఆడాలని హితవు

కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్ ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది. నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.



# తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నవ్

## శ్రేయస్‌కు సడెన్‌గా రోహిత్ కాల్..

ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు దిగి భారత జట్టు విజయంలో శ్రేయస్ అయ్యర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే నిజానికి తనను ఈ మ్యాచ్ లో ఆడే అవకాశం చాలా లక్కీగా వచ్చిందని చెప్పాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయపడటంతో కెప్టెన్ రోహిత్ శర్మ.. తొలివన్డేకు సిద్ధంగా ఉండమని చెప్పాడని వివరించాడు. అది చాలా సరదాగా జరిగిందని మురిసిపోతూ శ్రేయస్ చెప్పాడు. నిజానికి తొలి వన్డే ముందు రోజు రాత్రి, ఎలాగూ తను తుదిజట్టులో లేనని తెలిసి, మూవీ చూడటంలో శ్రేయస్ మునిగి పోయాడట. ఆ సమయంలో సడెన్ గా రోహిత్ కాల్ చేసి, కోహ్లీ మోకాలిలో వాపు వచ్చిందని, అతను గాయపడటంతో, తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నట్లు చెప్పినట్లు పేర్కొన్నాడు. దీంతో వెంటనే టీవీ కట్టేసిన శ్రేయస్ తర్వాతి రోజు మ్యాచ్ కు సిద్ధమయ్యాడు. ఇది చాలా ఫన్నీగా జరిగిందని పేర్కొన్నాడు. ఇలాగే గతేడాది కూడా ఒక సన్నివేశం జరిగిందని గుర్తు చేశాడు. గాయం కారణంగా తనకు విశ్రాంతినిస్తే తన స్థానంలో వచ్చిన ప్లేయర్ సెంచరీ చేశాడని పేర్కొన్నాడు. ఇక తొలి వన్డేలో శ్రేయస్ బ్యాటింగ్ కు దిగినప్పుడు ఇండియా కాస్త ఒత్తిడిలో ఉంది. అప్పటికే ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ వికెట్లు కోల్పోవడంతో 19/2తో తీవ్రమైన ఒత్తిడిలో నిలిచింది. ఈ దశలో మరో వికెట్ పడిపోతే, ఇంగ్లాండ్ చేతుల్లోకి మ్యాచ్ వచ్చేదే. అయితే ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన శ్రేయస్.. ఉగ్రరూపం దాల్చాడు. రావడం రావడంతోనే ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు సిక్సర్లు, తొమ్మిది ఫోర్లతో మెరుపు వేగంతో అర్థ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా 59 పరుగులు చేసి జట్టును కాస్త సురక్షిత పరిస్థితుల్లో నిలిపాడు. తన ఇన్నింగ్స్ పై ఆనందం వ్యక్తం చేశాడు. సహజ శైలిలో ఆడుతూ, బంతిని గ్యాపులోకి పంపించానని పేర్కొన్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టులో 140ం వేగంతో బంతులు విసిరే బౌలర్లు ఉన్నారని, అందుకే కాస్త జాగ్రత్తగా ఆడినట్లు పేర్కొన్నారు. ఇక దేశవాళీల్లో ఆడటం తన ఆటతీరును మెరుగుపర్చిందని పేర్కొన్నాడు. గతేడాది మొత్తం దేశవాళీల్లో ఆడటంతో ఫిట్ నెస్ తో పాటు అప్రోచ్ మారిందని చెప్పుకొచ్చాడు. నెట్ లో కూడా కఠోర శ్రమ చేయడం పనికొచ్చిందని వ్యాఖ్యానించాడు. ఇక తొలి వన్డేలో ఇంగ్లాండ్ కు శుభారంభం లభించినా యూజ్ చేసుకోలేకపోయింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ధాటిగా ఆడటంతో ఒక దశలో 75/0తో నిలిచింది. ఈ దశలో సాల్ట్ ను శ్రేయస్ రనౌట్ చేయడం మ్యాచ్ ను ములుపు తిప్పింది. ఆ తర్వాత వరుస విరామాల్లో భారత పేసర్లు వికెట్లు తీయడంతో మ్యాచ్ ఇండియా చేతుల్లోకి వచ్చింది. అయితే తను రనౌట్ గురించి ఆలోచించలేదని తెలిపాడు. సాల్ట్ కొట్టిన బంతిని బౌండరీకి వెళ్లకుండా అడ్డుకుని, వెంటనే కీపర్ వైపు బంతిని విసిరానని పేర్కొన్నాడు. అయితే మూడో పరుగుకు ప్రయత్నించి అయ్యర్ త్రోకు సాల్ట్ రనౌటయ్యాడు. అక్కడి నుంచి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కుదుపునకు గురై, కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. భారత్ టార్గెట్ ను 38.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ (87) తుదికంటా నిలిచి జట్టును విజయం దిశగా నడిపించాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ లో 1-0తో ఇండియా ఆధిక్యంలో ఉంది. తర్వాత వన్డే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది.



# శ్రేయస్ అయ్యర్‌ను ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు?

## సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు?.: ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు

ఇంగ్లాండ్ తో తొలి వన్డే మ్యాచ్ లో టీమిండియా ఘన విజయం సాధించడంలో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ కీలకంగా వ్యవహరించారు. అయితే వీరిలో శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో వన్డే కోసం విరాట్ రెడీ అవ్వడంతో మళ్లీ అయ్యర్ ను పక్కన పెట్టనున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో స్పందించిన పలువురు మాజీ క్రికెటర్లు.. ఇది సరైన తీరు కాదని విమర్శిస్తున్నారు. "శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై గురించి చేసిన వ్యాఖ్యలను తీసుకోవాడనికి ప్రయత్నిస్తున్నాను. కోహ్లీ ఫిట్‌గా లేదని శ్రేయస్ అయ్యర్ కు ఛాన్స్ వచ్చింది. అయితే, వన్డే వరల్డ్ కప్‌లో నాలుగో స్థానంలో దిగి 500కు పైగా పరుగులు చేసిన తొలి టీమిండియా బ్యాటర్ అతడు. అలాంటోడిని ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు? ఒకవేళ అతడు ఆడకపోతే సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు? విరాట్ కోహ్లీ ఏమైనా ఆడతాడా? లేదంటే గిల్‌ను నాలుగో స్థానంలోకి పంపిస్తారా?" అంటూ ఆకాశ్ చోప్రా ప్రశ్నించాడు. "జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి చర్చిస్తున్నారు. కానీ



నిజానికి అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అయ్యర్ క్రీజులోకి వచ్చే సమయానికి.. భారత జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. అలాంటి సమయంలో ఎవరైనా క్రీజులోకి వస్తే కాస్త నెమ్మదిగా ఆడుతుంటారు. కానీ, శ్రేయస్ అలా చేయలేదు. అతడి ఆత్మవిశ్వాసం అద్భుతం. ప్రత్యర్థిపై దూకుడుగా ఆడాడు. అస్సలు వెనకడుగు వేసేదే లేదంటూ దూసుకుళ్లాడు. జట్టు విజయం సాధించడానికి కారణం గిల్, అయ్యర్ భాగస్వామ్యం. కాబట్టి సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం కరెక్ట్ కాదు" అని జహీర్ పేర్కొన్నాడు.

# ఉస్మాన్ ఖవాజా అరుదైన ఘనత



ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్ లో అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసుపైబడిన క్రికెటర్లలో అత్యధిక పరుగులు సాధించిన తొలి ఆసీస్ బ్యాటర్ గా రికార్డుకెక్కాడు. అంటే టెస్టుల్లో.. 35 ఏళ్ల వయసు దాటిన తర్వాత 3000 పరుగుల మార్క్ ను టచ్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో 35 లేదా అంతకుమించిన వయసులో ఏ క్రికెటర్ కూడా 3 వేల పరుగుల మార్క్ ను టచ్ చేయలేదు. రీసెంట్ గా ముగిసిన తొలి టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీతో (232) మెరిశాడు. తద్వారా ఆసీస్ తరఫున డాన్ బ్రాడ్‌మన్ తర్వాత అత్యంత లేటు వయసులో డబుల్ సెంచరీ చేసిన క్రికెటర్ గా నిలిచాడు. ఖ్వాజా 38 ఏళ్ల 43 రోజుల వయసులో.. తన కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీని బాదాడు. ఈ మ్యాచ్ లో శ్రీలంకపై ఆస్ట్రేలియా భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం లంకతో జరుగుతోన్న రెండో మ్యాచ్ లో ఉస్మాన్ ఖ్వాజాతో పాటు నాథన్ లియోన్ కూడా ఓ రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా ఖండంలో.. టెస్టుల్లో 150కి పైగా వికెట్లు పడగొట్టిన తొలి నాన్ - ఆసియన్ బౌలర్‌గా నిలిచాడు.

## స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, నీరజ కోన, టిజి విశ్వ ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'తెలుసు కదా' రొమాంటిక్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ఈరోజు తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు, ఈ సందర్భంగా ఆయన మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తెలుసు కదా' నుండి ఒక బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో సిద్ధు తన మోస్ట్ స్టైలిష్ అవతార్ లో అదరగొట్టారు. బర్త్ డే స్పెషల్ పోస్టర్ లో, సిద్ధు, శ్రీనిధి శెట్టి మధ్య రొమాంటిక్ మూమెంట్, మరో సైడ్ రాశి ఖన్నా నుదిటిపై ముద్దు పెడుతూ కనిపించారు. పోస్టర్ ఇద్దరు అమ్మాయిలతో హీరో ప్రేమకథను ప్రజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీని క్రియేట్ చేసింది.



ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన డైరెక్టర్ గా పరిచయం అవుతున్న మూవీ 'తెలుసు కదా' పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ బాబా సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్గా పనిచేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.

## పూజా కార్యక్రమాలతో "డాన్ బోస్కో" చిత్రీకరణ ప్రారంభం..


**SIIMA & AHA అవార్డులలో ఉత్తమ డెబ్యూటెంట్ ప్రొడక్షన్ హౌస్ అవార్డును అందుకున్న ఎమర్జింగ్ ప్రొడక్షన్ హౌస్ లౌక్య ఎంటర్టైన్మెంట్స్, శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పనేని, శైలేష్ రామ నిర్మిస్తున్న మూవీ "డాన్ బోస్కో". కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు పి.శంకర్ గౌరి దర్శకత్వం వహిస్తున్నారు.**

శుక్రవారం పూజా కార్యక్రమాలతో మూవీ చిత్రీకరణ ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత నాగ వంశీ ముఖ్య అతిథిగా హాజరై.. అధికారిక పూజా కార్యక్రమంతో చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించారు. ముహూర్తం షాట్‌కు నిర్మాత సాహు గారపాటి కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు. చిన్నబాబు స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మూవీ టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమాలోని పాత్రలు ఎలా ఉంటాయో పోస్టర్‌లో చూపించారు. పోలీస్ స్టేషన్‌లోని మోస్ట్ వాంటెడ్ బోర్డు ఇంట్రెస్టింగా ఉంది. ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌గా మురళీ శర్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. లెక్చరర్ సుమతిగా మిర్నా మీనన్ నటిస్తున్నారు. మౌనిక, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.



## ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ తనయుడు దినేష్‌మహీంద్ర దర్శకత్వంలో ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ!

ఎన్.శంకర్.. ఈ పేరు వినగానే అందరికి శ్రీరాములయ్య,ఎన్‌కౌంటర్, జయం మనదేరా, భద్రాచలం, జై భోలో తెలంగాణ వంటి సంచలన విజయాలు సాధించిన చిత్రాలు మన కళ్ల ముందు మెదులుతాయి. అప్పట్లో ఈ చిత్రాలు ఎలాంటి ప్రేక్షకాదరణ పొందాయో అందరికి తెలిసిందే. తాజాగా ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ తనయుడు దినేష్‌మహీంద్ర తండ్రి బాటలో దర్శకత్వ ప్రతిభను నిరూపించుకోవడానికి రెడీ అయ్యాడు. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో దర్శకత్వ విభాగంలో శిక్షణ పొంది, స్క్రీన్‌ప్లే విషయంలో పలు కోర్సులను పూర్తిచేశాడు దినేష్‌మహీంద్ర. త్వరలోనే దినేష్‌మహీంద్ర దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ రూపుదిద్దుకోబోతుంది. నూతన తారలతో పాటు నూతన టెక్నిషియన్లను పరిచయం చేస్తూ యూత్‌ఫుల్ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీగా రూపొందనున్న ఈ చిత్రాన్ని "ఆరెక్స్ క్రియేషన్స్ " సంస్థ నిర్మిస్తుంది..షూటింగ్ ఏప్రిల్‌లో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పాటల రికార్డింగ్స్ జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తారు.



### ఫుల్ ఫన్ రైడ్‌గా ఆద్యంతం ఆకట్టుకునేలా

# 'లైలా' ట్రైలర్

### 'లైలా' చూసి మీ ఛాతీ చపాతీ అవుతుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్

ట్రైలర్ విషయానికి వస్తే.. లేడీస్ బ్యూటీ పార్లర్ నడుపుతున్న సోనూ మోడల్(విశ్వక్) అనుకోకుండా స్థానిక ఎమ్మెల్యే హత్య కేసులో ఇరుక్కున్నట్లు తెలుస్తుంది. దీంతో ఎమ్మెల్యే మనుషులు అతడు దొరికితే చంపేందుకు ప్రయత్నిస్తుంటారు. ఈ పరిస్థితిలో తన ప్రాణాలను రక్షించుకోవడానికి, సోనూ లైలాగా మారిపోతాడు. అయితే, లేడీ గెటప్‌లో మారిన విశ్వక్‌కు ఎదురైన అనేక సంఘటనలు ఏంటి? ఎమ్మెల్యే హత్య కేసుకు, సోనూకి సంబంధం ఏంటి? అనే విషయాలు సినిమాలో ఆసక్తికరంగా ఉండనున్నాయి. సోను మోడల్ పాత్రలో విశ్వక్ సేన్ యాక్టింగ్.. అతడు చేసే కామెడీ ఆకట్టుకోనుందని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ట్రైలర్ మొత్తం ఎట్రాక్టింగ్ డైలాగ్‌లతో నింపారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఫన్ రైడ్‌గా ఉంది. లేడీ పాత్రలో విశ్వక్ సేన్ చేసే అల్లరి థియేటర్లలో ప్రేక్షకులు పడిపడి నవ్వేలా చేస్తుందనడంలో సందేహం లేదు. అటు హీరోయిన్ ఆకాంక్ష శర్మ తన గ్లామర్ షోతో యూత్‌ను ఆ క ట్టుకో నుంది.

లియోన్ జేమ్స్ సంగీతం మేజర్ అసెట్‌గా రానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలను రెట్టింపు చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ..''ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. థియేటర్లలో మీరు నవ్వి నవ్వి మీ ఛాతీ చపాతీ కావాలని డిసైడ్ అయ్యాం. కచ్చితంగా లైలా మిమ్మల్ని బాగా నవ్విస్తుంది. ట్రైలర్ బయటకు వచ్చింది కాబట్టి.. నాకంటే ట్రైలర్ ఎక్కువ



**మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. విశ్వక్ సేన్ తొలిసారి ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ఈ అంచనాలను పెంచాయి. సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో చేస్తున్న టీమ్ తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఏ మాల్‌గా చాలా గ్రాండియర్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేసి ఆడియన్స్‌లో మరింత హైప్ పెంచేసింది.**

మాట్లాడాలని అనుకుంటున్నా. ప్రీరిలీజ్ ఈవెంట్ ఉంది కాబట్టి అక్కడ మాట్లాడుతా. లైలా నుంచి నెక్స్ట్ అటక్ పటక్ రిలీజ్ అవుతుంది. ఆ సాంగ్ నేనే రాశా. అది కూడా మీకు నచ్చుతుంది. ఫిబ్రవరి 14న అందరూ థియేటర్లలో కలుద్దాం.'' అని చెప్పారు. అనంతరం మీడియా అడిగిన ఆసక్తికర ప్రశ్నలకు టీమ్ సమాధానాలిచ్చారు

**లైలా టార్గెట్ ఏంటి? ఎంటర్‌టైన్‌మెంట్ యేనా?**

డైరెక్టర్ రామ్ నారాయణ్: పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది.

**సినిమా సెన్సార్ అయింది కదా? రిపోర్ట్ ఏం వచ్చింది?**

విశ్వక్ సేన్: నేను ఈ సినిమాలో లేడీ గెటప్ వేసింది ఎంటర్‌టైన్ చేయడానికి. మా ఇంటెన్షన్ కేవలం మిమ్మల్ని నవ్వించడమే. అందులో భాగంగానే కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. యూత్‌కు పవర్‌ప్యాక్డ్‌గా సినిమా ఉంటుంది.

**విశ్వక్ గారూ.. ఈ సినిమాకు సంబంధించి మీకు కష్టమనిపించింది ఏంటి?**

విశ్వక్ సేన్: సాయంత్ర పూట ఇంట్లో ఒక్కడినే ఉండడం కష్టం అయింది. ప్యాంట్, షర్ట్ వేసుకుని ఈ గెటప్‌లో బయటకు వెళ్లడం కుదరలేదు. ఈ గెటప్ కోసం రోజూ రెండు గంటలు పట్టేది.

**కామాక్షి గారూ.. ఈ సినిమాలో మీ రోల్ ఏలా ఉంటుంది?**

నటి కామాక్షి భాస్కర్ల: ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అందుకే టీజర్, ట్రైలర్‌లో ఎక్కడా చూపించలేదు. కామాక్షి అంటే చాలా ఇంటెన్స్ రోల్స్ చేస్తుందనే మార్క్ ఉంది. ఆ మార్క్‌కు తగ్గట్లే ఇందులో నా పాత్ర ఉంటుంది. ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ రామ్ నారాయణ్‌దే.

**భానూ గారూ విశ్వక్ సేన్‌తో మీ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంది?**

డాన్స్ మాస్టర్ భాను: ఈ సినిమాలో అన్ని పాటలు నేను చేశాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన విశ్వక్ గారికి థ్యాంక్స్. ఫస్ట్ సాంగ్ సోనూ మోడల్ పెద్ద హిట్ అయింది. అలాగే లాస్ట్ సాంగ్ కోయి కోయిని కూడా హిట్ చేశారు. ప్రతి సాంగ్ సందర్భానుసారం ఉంటుంది. సినిమా మొత్తం బ్లాక్‌బస్టర్‌గా ఉంటుంది.



## 'లైగర్'లో అనవసరంగా నటించా

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉ ఉడిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.

## సమంత చాలా.. దురదుష్టవంతురాలు

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటుంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.




అక్కినేని లాంటి పెద్ద కుటుంబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవం తురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉ న్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

## అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది.

లోపల బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## పెళ్లి చేసుకోకండి : థమన్

ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. 'ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్ళు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉ ఒడే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉ ంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం" అని తమన్ అన్నారు.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756